# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 06-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:114 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ట్రంప్ సుంకాల ఎఫెక్ట్..

అమెరికా విధించనున్న సుంకాల గడువు సమీపిస్తున్న వేళ ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ప్రధాని మోదీ ఈ విషయంపై మౌనంగా ఉన్నారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తీవ్రంగా స్పందించారు.

### టేకాఫ్‌కు ముందు ఫైర్ అలర్ట్...

స్పెయిన్‌లో విమానంలో గందరగోళం నెలకొనడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. టేకాఫ్ అవుతున్న విమానంలో ఫైర్ అలారం మోగడంతో ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయాణికులు విమానం రెక్కల మీదుగా కిందకు దూకేశారు. ఈ ఘటనలో పలువురికి గాయాలయ్యాయి. స్పెయిన్‌లోని పాల్మా డె మేయర్క్ విమానాశ్రయం నుంచి మాంచెస్టర్‌కు ర్యాన్‌ఎయిర్‌కు చెందిన బోయింగ్ 737 విమానం బయలుదేరేందుకు సిద్ధమవుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది.



02

## పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం

### లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు

- అలాంటి వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు..
- చిన్నారులపై లైంగిక దాడుల నివారణపై హైదరాబాద్‌లో సదస్సు
- మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సీఎం
- నేరస్థులను కఠినంగా శిక్షిస్తామని, ఎవరినీ వదిలిపెట్టమని హెచ్చరిక
- లైంగిక దాడులపై సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి
- భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు పూర్తి అండగా నిలుస్తున్నామని వెల్లడి



హైదరాబాద్,జూలై05,(నిజం చెపుతాం) చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి అత్యంత కఠినమైన శిక్షలు తప్పవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు.

## తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు బాధ్యతల స్వీకరణ

- తెలంగాణ బీజేపీ పగ్గాలు చేపట్టిన ఎన్. రామచందర్‌రావు
- హాజరైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ
- గజమాలతో రామచందర్‌రావుకు ఘన సత్కారం
- బాధ్యతల స్వీకరణకు ముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



02

## రైతు సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం

- రేవంత్ కు బేసిన్ లు తెలియదు... బెండకాయలు తెలియదు
- సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు రావాలని సవాల్
- అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విమర్శ
- చర్చకు సిద్ధపడేందుకు సీఎంకు 72 గంటల సమయం ఇస్తున్నాం
- ముఖ్యమంత్రికి బేసిన్ల గురించి గానీ, ప్రాజెక్టుల గురించి గానీ కనీస అవగాహన లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,జూలై 05,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులు, రైతు సమస్యలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించిన కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. ఈ నెల 8వ తేదీ ఉదయం 11 గంటలకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు తాము వస్తామని, చర్చకు సిద్ధపడేందుకు సీఎంకు 72 గంటల సమయం ఇస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రికి బేసిన్‌ల గురించి గానీ, ప్రాజెక్టుల గురించి గానీ కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ నీళ్లు ఆంధ్రాకు, నిధులు ఢిల్లీకి తరలిపోతున్నాయని, నియామకాలు ఆయన వ్యక్తులకే దక్కుతున్నాయని ఆరోపించారు. సమైక్య రాష్ట్రంలో నీళ్ల వాటాలో అన్యాయం జరగడం వల్లే తెలంగాణ ఉద్యమం పుట్టిందని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం రైతుబంధును నాట్లు వేసే సమయంలో ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వచ్చే ముందు రైతు భరోసా ఇస్తోందని విమర్శించారు.



## ఆసుపత్రి నుంచి మాజీ సీఎం కేసీఆర్ డిశ్చార్జ్

- అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్న మాజీ సీఎం కేసీఆర్
- సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి శనివారం డిశ్చార్జ్
- ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించిన వైద్యులు
- చక్కెర, సోడియం స్థాయిలు అదుపులోకి వచ్చినట్లు స్పష్టం
- నందినగర్‌లోని నివాసానికి చేరుకున్న కేసీఆర్

హైదరాబాద్,జూలై05,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నారు. గురువారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరిన ఆయన, ఈ రోజు సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం ఆయన నేరుగా నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.ఈ నెల 3వ తేదీన జ్వరంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం, సోడియం స్థాయిలు పడిపోవడంతో కేసీఆర్‌ను కుటుంబసభ్యులు హుటాహుటిన యశోద ఆసుపత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు.

## శేషాచలంలో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్ల ఎదురుదాడి

- అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో చోటుచేసుకున్న ఘటన
- తమిళనాడుకు చెందిన స్మగ్లర్ గోవిందన్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- రూ. 80 లక్షల విలువైన 26 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- తప్పించుకున్న మరో 10 మంది కోసం ముమ్మర గాలింపు
- స్మగ్లర్ల నుంచి కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్న అధికారులు

02






02

## మంత్రి సీతక్కకు బెదిరింపు లేఖ

- వారం క్రితం వైరల్ అయిన మావోయిస్టుల పేరిట లేఖ
- తాజాగా తెరపైకి వచ్చిన మరో సంచలన లేఖ
- ఆ లేఖ తాము రాయలేదని స్పష్టం చేసిన మావోయిస్టు పార్టీ

## భాగ్యనగరాన్ని ముంచెత్తిన వర్షం..

- హైదరాబాద్ నగరంలో పలుచోట్ల కుండపోత వర్షం
- బేగంబజార్, కోఠి, ఖైరతాబాద్ సహా ప్రధాన ప్రాంతాలు జలమయం
- రోడ్లపై నీరు చేరడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- పలు ముఖ్యమైన రహదారులపై నిలిచిపోయిన ట్రాఫిక్
- పనులపై బయటకు వెళ్లిన ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు



హైదరాబాద్,జూలై05,(నిజం చెపుతాం) భాగ్యనగరంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆకస్మికంగా కురిసిన కుండపోత వర్షానికి నగరంలోని పలు ప్రధాన ప్రాంతాలు జలమయమయ్యాయి. కార్యాలయాలు, ఇతర పనుల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే నగరవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నగరంలోని కోఠి, బేగంబజార్, అబిడ్స్, సుల్తాన్ బజార్, బషీర్ బాగ్, నాంపల్లి, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ వంటి కీలక ప్రాంతాల్లో రహదారులు నీటితో నిండిపోయాయి.

# విద్యా సంస్థల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి





డిండి,జూలై 05 నిజంచెపుతాం :విద్యా సంస్థల్లో విద్యార్థులకు అన్నిరకాల వసతులు (సదుపాయాలు)ఉండాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.డిండి మండలకేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలను సందర్శించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకులాలు , రెసిడెన్సియల్ పాఠశాలలు, కళాశాలలు విద్యాసంస్థలు, కేజీవీబీలలో విద్యార్థులకు అన్ని రకాలుగామౌలిక వసతులు వుండాలని అన్నారు.డిండి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల మరియు కళాశాలఉన్నా సమస్యలగురించి ప్రిన్సిపాల్ శిరీష ను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో డ్రేనేజ్,వాటర్ పైప్ లైన్ సమస్యావుందని దీనిగురించి ఇదివరకే ప్రభుత్వానికి నివేదిక అందించామని, కోతుల బెడద చాలవుందని, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలనిప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డీ ఓ రమణారెడ్డి, రెసి డెన్సియల్ పాఠశాలల జోనల్ అధికారి విధ్యరాణి,మండల విద్యాధికారి గొప్యనాయక్ తదితరులున్నారు.చాలి.

# అందని ద్రాక్షలా మారిన ఇందిరమ్మ ఇండ్లు

**- ప్రభుత్వాలు మారినా నిరుపేదల బ్రతుకులు మారక పాయే.**
**- పాలకులకు ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లకోసం గుర్తుకు వస్తారా మిగితా సందర్భాలలో గుర్తుకురారా....**



డిండి జూలై 05 నిజంచెపుతాం :పేదింటి కల కలగానే మిగిలిపోయింది.ఇండ్లు ఉన్నవారికే ఇందిరమ్మ ఇండ్లు,నిరుపేదలకు గుండు సున్నా?. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని, చెప్పి ఇప్పుడు పేద వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా నాయకులకు మరియు అనుచరులకు మాత్రమే ఇస్తున్నారు, పేదవారు ఎప్పుడు పేదవారి లాగానే ఉండాలా? ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బతుకులు మాత్రం మారడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. డిండి మండల కేంద్రంలోనీ డిఎస్టి కాలనీకి సమీపాన ఉన్న బేడ బుడగ జంగాల కాలనీ లో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పథకాలకు నోచుకోలేదని కాలనీవాసులు వాపోతున్నారు. కాలనీలో రోడ్లు, మరియు మంచినీటి సౌకర్యం కూడా సరిగా లేదని, చిన్నపాటి వర్షానికి ఇండ్లలోకి వర్షం నీరు వస్తుందని, దోమల బెడద, కోతుల బెడద ఉందని అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని, దోమలు ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు డెంగీ జ్వరాలకు బారిన పడి హాస్పిటల్ చుట్టూ తిరగాల్సి వస్తుందని అంటున్నారు. పొట్ట కూటికోసం ఉదయం బయలుదేరి రాత్రికి రాగానే కరెంటు సరిగ్గా లేకపోవడంతో దోమలతో నరకయాతన అనుభవిస్తున్నారని అంటున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి మాదని మా బ్రతుకుల్లో వెలుగులు నింపాలనిఅధికారులకు విన్నవించుకుంటున్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ రాజ్యంలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు స్పందించి కాలనీలో నెలకొన్న సమస్యలను ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించాలని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు నిరసన తెలిపి వినతి పత్రం ఇచ్చారు.

# ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి: షానూర్ బాబా

**- తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వానికి విజ్ఞప్తి.**



ఆలేరు జూలై 5 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లాలో శనివారము నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడాతు గత ప్రభుత్వంలో ఇచ్చిన పట్టాలు ఉన్నా,భూములు చూపించకపోవడం బాధాకరం అని తెలిపారు.ఈ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు."సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ జర్నలిస్టులు కష్టాలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షులు కుళ్ళ సిద్దులు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ నరేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ నబి తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో పీర్ల కొట్టనికి ఐరన్ గ్రిల్,గేటును అందజేత

**- వై.యస్.ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి**



మోటకొండూరు: జూలై 04(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో పీర్ల కొట్టనికి ఐరన్ గ్రిల్,గేటును ఏర్పాటు చేసిన వై.యస్.ఆర్ ఫౌండేషన్ అధినేత యెల్లంల సంజీవరెడ్డి శనివారం రోజు మొహర్రం పండగ సందర్భంగా పీర్లకు ఉదు,బెల్లం చదివించి దట్టి సమర్పించి ప్రత్యేక పూజాలు నిర్వహించారు. గ్రామ ముస్లిం సోదరులు మాట్లాడుతూ...మేము అడగగానే పీర్ల కొట్టనికి ఐరన్ గ్రిల్ గేటు ఏర్పాటు చేసినందుకు వై.యస్.ఆర్ ఫౌండేషన్ అధినేత సంజీవరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# చింతల బస్తిలో డ్రైనేజీ పనులు మధ్యలోనే ఆపివేత



**-ప్రజల ఇబ్బందులపై సిపిఐ ప్రతినిధుల స్పందన.**

ఆలేరు జూలై 5 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక బృందావన్ కాలనీ కాలేజ్ సమీపం లో కాలేజీ దగ్గర డ్రైనేజీ మోరి నిర్మాణం మధ్యలోనే నిలిపివేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సర్వజనిక రాకపోకలకు అడ్డంగా ఉండేలా మోరిని తవ్వి పనులను పూర్తి చేయకపోవడంతో చదువులకు వెళ్తున్న పిల్లలు,వృద్ధులు, మహిళలు నిత్యజీవితంలో అసౌకర్యానికి గురవుతున్నారు.ఈ పరిస్థితిని పరిశీలించిన సిపిఐ పార్టీ ప్రతినిధులు,వెంటనే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఈ సమస్యపై మున్సిపల్ కమిషనర్‌కు ఒక వినతి పత్రంను అందజేశారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్,టౌన్ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు,సత్తయ్య,పూలమ్మ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సీఎం

చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

# మహిళలు, పిల్లల భద్రతకే తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న సీఎం

బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సీనియర్ నేత ఎన్. రామచందర్‌రావు శనివారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ డీకే అరుణతో పాటు పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు, ఆయన్ను గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు రామచందర్‌రావు తన నివాసం నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరారు. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సరస్వతీ దేవి ఆలయంలో, చారిత్రక చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకున్నారు.

# శేషాచలంలో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్ల ఎదురుదాడి

శేషాచలం అడవుల్లో 'పుష్ప' సినిమా సీన్ కనిపించింది. ఎర్రచందనం స్మగ్లర్లు మరోసారి రెచ్చిపోయారు. అక్రమంగా తరలిస్తున్న ఎర్రచందనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపైనే ఎదురుదాడికి దిగారు. ఈ ఘటన అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ దాడిలో ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు, సుమారు రూ. 80 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళితే, సుండుపల్లి మండలం కావలిపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎర్రచందనం దుంగలను ఒక డంపింగ్ కేంద్రం నుంచి తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని స్మగ్లర్లను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే, పోలీసులను చూసిన సుమారు 11 మంది స్మగ్లర్లు, కూలీలు వారిపై కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసి తప్పించుకునేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలో పోలీసులు ధైర్యంగా వారిని ఎదుర్కొని, తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన 10 మంది అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సందర్భంగా, రూ. 80 లక్షల విలువ చేసే 26 ఎర్రచందనం దుంగలతో పాటు, రెండు కత్తులు, రెండు గొడ్డళ్లను స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. గోవిందన్‌పై గతంలోనూ ఇలాంటి నాలుగు కేసులు ఉన్నాయని ఆయన వెల్లడించారు. పరారైన స్మగ్లర్ల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. తమిళనాడు నుంచి కొందరు వ్యక్తులు ఈ ప్రాంతంలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం ఉండటంతో గ్రామాల్లో నిఘా పెంచామని పోలీసులు తెలిపారు.

# మంత్రి సీతక్కకు బెదిరింపు లేఖ

రాష్ట్ర మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ కొన్ని రోజుల క్రితం విడుదలైన మావోయిస్టుల లేఖ తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన విషయం విదితమే. అయితే, ఈ వ్యవహారంలో తాజాగా కీలక మలుపు చోటుచేసుకుంది. ఆ లేఖను తాము విడుదల చేయలేదని మావోయిస్టు పార్టీయే స్వయంగా ప్రకటించింది.వారం క్రితం మంత్రి సీతక్కను హెచ్చరిస్తూ మావోయిస్టుల పేరుతో ఒక లేఖ వెలుగులోకి వచ్చింది. ఇది మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా ప్రచారమైంది. ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లోనూ ఆందోళన వ్యక్తమైంది. అయితే, ఈ లేఖపై మొదటి నుంచి కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో మావోయిస్టు పార్టీయే దీనిపై స్పష్టత ఇచ్చింది.సీతక్కను ఉద్దేశించి తాము ఎలాంటి లేఖ రాయలేదని తేల్చిచెబుతూ మావోయిస్టు పార్టీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీయే స్వయంగా ఖండించడంతో ఆ మొదటి లేఖను ఎవరు సృష్టించారు? వారి ఉద్దేశం ఏంటి? అనే దానిపై చర్చ జరుగుతోంది.

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు..

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు.అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది.

# మృతుని కుటుంబానికి 50కేజీల బియ్యం అందజేత

**- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి**

మోటకొండూరు: జూలై 04(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన బచ్చె పెద్ద బాలమ్మ కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి రెడ్డి సహకారంతో 50 కేజీల బియ్యాన్ని,శనివారం రోజు మృతుని కుటుంబాన్ని యెల్లంల సంజీవ రెడ్డి పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, సీనియర్ నాయకులు చాడ శశిధర్ రెడ్డి,పంతుల రవీందర్,ఓర్సు యాదగిరి,బచ్చె రాములు,యండి. పాషా,ఆడెపు



శ్రీరాములు,గండికోట శివయ్య,ఏకు బాస్కర్ రెడ్డి కుంటుబ సభ్యులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

తుర్కపల్లి, జూలై 5(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలంలో పలు కుటుంబాలను ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం పరామర్శించారు. పెద్దతండ గ్రామంలో మోతిలాల్, గొల్లగూడెం గ్రామంలో దేశ పాండే బాలయ్య, నాగాయపల్లి తండాలో స్వామి నాయక్, బిల్యానాయక్ తండాకు చెందిన భూక్య గోవింద్ లు ఇటీవల మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్రెడ్డి, మాజీ ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్ కుమార్ ,ఏషా బోయిన రాజయ్య, బద్దు నాయక్, నరసింహారెడ్డి,రాజేష్ నాయక్, సాగర్ల పరమేష్ యాదవ్ ,ఎండి రహమత్ షరీఫ్, బిచ్చు



నాయక్, హరి నాయక్ ,లచ్చిరాం ,భాస్కర్, నల్ల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి: కర్రె చంద్రశేఖర్



యాదగిరిగుట్ట,జులై5(నిజంచెపుతాం)తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ యువజన నాయకుడు కర్రె చంద్రశేఖర్ కురుమ డిమాండ్ చేశారు. శనివారం మల్లపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.దొడ్డి కొమురయ్య వర్ధంతిని ప్రజలు మర్చిపోయేల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దొడ్డి కొమురయ్య వర్ధంతి రోజున సమైక్య వాది మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారని, తెలంగాణ ఉద్యమకారుల ఆనవాళ్లు లేకుండా చేయాలనే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ట్యాంకు బండ్ దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేస్తామని చెప్పి ఏడాది గడుస్తున్న ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గౌడ శ్రీశైలం,మాజీ ఉప సర్పంచ్ పల్లె పాటి మాధవులు,బీఆర్ఎస్ వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఒగ్గు మల్లేష్,మోటే శేఖర్,ఇండ్ల ప్రసాద్, ఓరుగంటి శ్రీధర్, బరిగే రాజు, గోపి వంశీ, దాసరి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# త్రిబుల్ ఐటీ బాసరకు ఎంపికైన గీతిక విద్యార్థికి సన్మానం

**- ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, జూలై 5 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన సద్దల గీతిక త్రిబుల్ ఐటీ బాసర గురుకుల పాఠశాలలో ఆరు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్సుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రదానోపాధ్యాయుడు ఎల్. శ్రీనివాస్ శనివారం తెలిపారు. అనంతరం గీతికను శాలవాలతో సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి సద్దల నాగరాజు, ఉపాధ్యాయులు రాఘవరెడ్డి, వెంకటేశ్వర్లు, గోపయ్య, అనిల్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ

నేరేడుచర్ల, జూలై 5 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీలో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో బాగంగా 34వ రోజు శనివారం గృహస్తులకు పారిశుధ్యం, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడంపై అవగాహన కల్పించారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో డెంగ్యూ, మలేరియా వ్యాపించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహాన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఫ్రైడే ని డ్రై డే గా పాటించాలని కోరారు. రోడ్ల వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. మురుగు కాల్వను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, కార్యాలయ, వార్డు అధికారులు, సిబ్బంది, మెప్మా, ఆర్పీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





# నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి మహర్దశ

**- 40 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసిన పర్యాటక శాఖ**

పాలేరు, జూలై 05 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధికి తెలంగాణ పర్యాటక శాఖ కసరత్తు చేస్తుంది. ఇప్పటికే 40 కోట్ల రూపాయలతో టెండర్లు వేశారు. ప్రస్తుతం సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేసి బౌద్ధ స్తూపమునకు సంబంధించిన భూమి రక్షించే విధంగా జియో టాగింగు చేసి భారీ సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేస్తున్నారు.ఆక్రమణకు గురైన భూమి స్వాధీనం.ఈ స్థూపాన్ని ఆనుకొని 42 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా చాలావరకు ఆక్రమణకు గురైంది. ప్రస్తుతం స్థూపం చుట్టూ 7 ఎకరాల భూమి మాత్రమే టూరిజం శాఖ పరిధిలో ఉంది. కాగా కబ్జాకు గురైన భూమిని కొందరు సాగు చేసుకుంటుండగా మరికొంత ఖాళీగా ఉంది. అక్కడే ఉన్న ఆశ్రమం ఆధీనంలోనూ కొంత భూమి ఉందని రెవెన్యూ అధికారులు సర్వే ద్వారా తేల్చారు.





సర్వే నంబర్ 256లోని మొత్తం 49 ఎకరాలను స్వాధీనం చేసుకుని చుట్టూ హద్దులు నిర్ణయించారు. కాంక్రీట్ హద్దురాళ్లతో మళ్లీ ఎలాంటి ఆక్రమణలకు గురికాకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు.

# రైతులకు యూరియా కొరత...

**- వానాకాలం పంట సీజన్ ప్రారంభానికి ముంద.**

సూర్యాపేట జిల్లానేరేడుచర్ల, జులై 5(నిజం చెపుతాం న్యూస్):సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం సాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు నేరేడుచర్ల మండలంలో వ్యవసాయం విస్తీర్ణం చాలా పెద్దది వ్యవసాయం చేసే రైతులు వరి పంట బాగా పండిస్తారు సాగర్ ఆయకట్టు కింద ఈ మండలంలోని రైతులు వ్యవసాయం చేసుకుంటారు ఎక్కువ ఈ ప్రాంతం నుంచి వరిఎక్కువగా పండుతుంది ఈ ప్రాంతంలో యూరియా ఎక్కువ వాడకం ఉంటుంది. రైతులకు సీజనకు ముందే యూరియా కొరత సృష్టించాలని చూస్తున్న ఫర్టిలైజర్ డీలర్లు. అధిక ధరలకు రైతులకు యూరియా ఒకబ్యాగ్ 45 కేజీల.రూపాయలు 300 నుంచి 350 రూపాయల వరకు యూరియా అమ్ముతున్నారని రైతులు తెలుపుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ ఇబ్బంది ఉండకుండా ఉండాలని ఫర్టిలైజర్ యూరియా రైతులకు సరిపడా కొంతమేరకుముందుగానే సరఫరా చేసి నిల్వ చేశారు.కేంద్ర ప్రభుత్వం నుంచి యూరియా సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది కేంద్ర ప్రభుత్వం కొన్ని మెట్రిక్ టన్నులు అవసరం ఉందనినౌకాశ్రయం ద్వారా యూరియాసరఫరా చేయాల్సి ఉండగా కొంతమేరకు ట్రాన్స్పోర్టేషన్ సరిగ్గా లేదని కారణంతో యూరియా సరఫరా కొంచెం ఆలస్యం అవుతుందని అధికారుల అంచనా వేసినట్టు తెలిసింది. ఇదే అదునుగా చూసుకొని ఫర్టిలైజర్ డీలర్లు అందరూ కలిసి యూరియా కొరత సృష్టించాలని కొందరు మండలాల వారిగా డీలర్లు అందరి కలిసి తీర్మానం చేసుకుంటున్నారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రేటు గిట్టుబాటు కాదని డీలర్లు సమావేశమై ఈ రేటు పై రైతులకు యూరియా సరఫరా చేయలేమని ఫర్టిలైజర్ డీలర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా లో కొన్ని ప్రాంతాల అసోసియేషన్ డీలర్లు తీర్మాణ కాపీలు సోషల్ మీడియాలో పెడుతున్నారు. సోషల్ మీడియాలో డీలర్లు పెట్టిన స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారులు వ్యవసాయ అధికారులు.వీడియో



కాన్ఫరెన్స్ లు పెట్టి10నుంచి 20 ఎకరాలు ఉన్న రైతుకు కూడా రెండు బ్యాగులు మూడు బ్యాగులు ఇవ్వాలని రైతులుకు వ్యవసాయ అధికారులు సహకార సంఘాలకు తెలిపారు. యూరియా సరఫరా కొరత సృష్టించి ఫర్టిలైజర్ లో ఉన్న స్టాక్ ను అధిక ధరలకు విక్రయిస్తున్న డీలర్లు నేరేడుచర్ల మండలంలో ఫర్టిలైజర్ డీలర్లు యూరియా అందుబాటులో లేక రైతులకు సమాధానం చెప్పలేకపోతున్నారు. ఫర్టిలైజర్ల ద్వారా కాంప్లెక్స్ ఎరువులు కొంటున్న యూరియ కూడా మీరే ఇవ్వాలని డీలర్లని రైతులు బతిమిలాడుతున్న ఫర్టిలైజర్ ఢీలర్లు మాత్రం రైతులు ఇదే అదునుగా చూసుకొని డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారు కొంతమంది డీలర్ షాపు వాళ్లు బిల్లులో యూరియా ధర వేయడం లేదు ఎందుకు వేయటం లేదంటే మీకు యూరియా కావాల్నా? రేటు కావాలని రైతులను డీలర్లు బెదిరిస్తున్నారు బిల్లులో యూరియా ధర వేయకుండా రైతులకు విక్రయిస్తున్నారనినేరేడుచర్ల మండలంలోని ఫర్టిలైజర్ డీలర్లుయూరియాఅధికధరలకు విక్రయిస్తున్నారు సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఫర్టిలైజర్ డీలర్ల దగ్గర యురియా స్టాక్ ఎంత నిల్వ ఉందో మండలాల వారిగా ఎంక్వయిరీ చేయించవలసిందిగా రైతులు కోరుతున్నారు.

# సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ...

**- నేరేడుచర్ల టి.యుసి. ఐ. సంఘ ఆధ్వర్యంలో**

నేరేడుచర్ల, జూలై 5 (నిజం చెపుతాం న్యూస్):ఈనెల 9న నిర్వహించే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్పోస్టర్లు శనివారం నేరేడుచర్ల టీయుసిఐ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయుసిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ మట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు చట్టాలను రద్దు చేయాలని, పనికి తగ్గ వేతనం చెల్లించాలని, అన్నీ పథకాలను వెంటనే అమలు చేయాలని కోరుతూ నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీయుసీఐ జిల్లా నాయకులు రజాక్, బైరం ఆనంద్, దేవయ్య,



లక్ష్మయ్య, నాశయ్య, దేవయ్య, రంగయ్య, శాంతయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపైడిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కలిసిన రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ

బోనకల్,జూలై 5, నిజం చెపుతాంబీ రావినూతల గ్రామంలో సిసి రోడ్లు మరియు బడి తండా దుద్దుకూరి ముత్యాలమ్మ గుడి వరకు బీటి రోడ్డు అలాగే గ్రామం నుంచి వివిధ గ్రామాలకు వెళ్లే లింకురోడ్లు పలు సమస్యలపై రావినూతల సొసైటీ చైర్మన్ మైనేని నారాయణ, చేబ్రోలు వెంకటేశ్వర్లు,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని కలిసి వినతి పత్రం అందించారు దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికుండ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి రవి,జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ జానీ పాషా, బోనకల్ మైనార్టీ ఉపాధ్యక్షులు ఎస్ కే బడే,ఇందిరమ్మ కమిటీ మెంబర్ బంధం



సైదులు, సొసైటీ డైరెక్టర్ జోనబోయిన గోవిందు, తదితరులు పాల్గొన్నారు

# భాగం ఫౌండేషన్ ,ఆర్థిక సాహయం..

**- తాటి చెట్టు నుండి కింద పడి మరణించిన కుటుంబానికి అండ**

బోనకల్, జూలై 5 నిజం చెపుతాం:ఇటీవల తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి మరణించిన గీత కార్మికుడి కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాకేష్ రూ . 5 వేలు ఆర్థిక సాయమందించారు. మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన మంద రాములు ఇటీవల ప్రమాదవశాత్తు తాటిపైనుండి కిందపడి మరణించిన ఘటన విధితమే. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆర్థిక సాయమందించిన అనంతరం ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ మృతుడి కుటుంబంలోని చిన్నారుల చదువుల అవసరాల నిమిత్తం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మరికొందరు దాతలు ముందుకొచ్చి ఈ



కుటుంబంలోని చిన్నారుల చదువుకు భరోసానివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగం సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారుని ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం

పాలేరు, జూలై 5 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో 261 బూత్ లో మామిడి లక్ష్మణ్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల కుక్కల



హనుమంతరావు, మాజీ ఎంపీటీసీ గుడిపాటి ముక్కంటి, అయితేనబోయిన శీను, షేక్ సుభాన్, కొండబాల రాంబాబు, కాసేబోయిన మల్లయ్య, కొమ్మనబోయిన సీతారాములు, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గొలుసు పవన్, సోమనబోయిన సాయి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అందచేత...





పాలేరు, జూలై 05 ( నిజం చెపుతాం న్యూస్ ) స్థానిక శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధుల నుండి పాలేరు నియోజకవర్గం చనిపోయిన ప్రతి కుటుంబానికి ఒక కుటుంబ సభ్యుడిగా, ఇంటి పెద్ద కొడుకుగా, తన వంతు సహాయం అందించాలని ఉద్దేశంతో పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అనే కార్యక్రమం ద్వారా ఈరోజు కూసుమంచి మండలంలో చనిపోయిన 13 కుటుంబాలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా 10,000/- రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ బీమిరెడ్డి శ్రీనివాస్, రెడ్డి సీడీసీ చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ వడిత్య సెట్ రామ్ నాయక్, కూసుమంచి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, జిల్లా నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల సత్యనారాయణ, రేలా వెంకటరెడ్డి, ప్రభాకర్, దేగల మల్సూర్, బోడ వీరన్న, సంగబత్తుల లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, రమేష్ రెడ్డి, లోకా నాయక్, మీరాబాయి, బెల్లంకొండ కిరణ్, చాట్ల పరశురాం, కూసుమంచి మండల యూత్ సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ రెడ్డి, కో-కన్వీనర్ గోకినపల్లి గోపి, అశోక్ రాంకీ రెడ్డి, సంద్ర వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయాలి

**- ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు గాదె వరుణ్ కుమార్**

**- భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తిరుమలాయపాలెం మండల కమిటీ**

తిరుమలాయపాలెం జులై 5 నిజం చెప్పుతం న్యూస్,, తిరుమలయపాలెం మండలం లో విద్యార్థులతో నిరసన తెలుపడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు గాదె వరుణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ లేక ఇబ్బందులు గురి అయ్యి సందర్భాల్లో కనిపించడం జరిగింది. మరియు కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా విద్యార్థులకు ఇబ్బందులు పడతున్నారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు విడుదల చేయాలి మరియు స్కాలర్షిప్ లకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు మంజూరు చేయాలి మరియు ఉపాధ్య ఖాళీలను భర్తీ చేయాలి, పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించాలి. లేదంటే రాబోయే రోజుల్లో




ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఎమ్మెల్యేల, మంత్రుల కార్యాలయాలు ముట్టడిస్తాం అన్నారు,మరియు పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా చేయాలి అన్ని అన్నారుఈ కార్యక్రమంలో సభ్యులు చరణ్,విష్ణు, సాయి, ప్రవీణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమం నందు లేళ్ల కార్తీక్ జన్మదిన వేడుకలు

**- అంగన్వాడి సెంటర్లలో కేక్ కటింగ్**

బోనకల్, జూలై 5 .నిజం చెపుత%శీ%:మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావు,అక్క లేళ్ల మోనా కుమారి కుమారుడు లేళ్ల కార్తీక్ జన్మదినం సందర్భంగా రాయన్నపేట గ్రామంలోని బీసీ, ఎస్సీ, అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలతో కేక్ కట్ చేయించి చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగినది, బోనకల్ మండల కేంద్రంలోని వృద్ధాశ్రమం నందు వృద్ధులకు వికలాంగులకు అన్నదానం ,పండ్లు పంపిణీ చేయడం జరిగినది , ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మార్పులు ప్రేమ్ కుమార్ , బోనకల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చావా నాగేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చింతకాయల సతీష్ , మందా సురేంద్ర కుమార్,



పాల్గొన్నారు అన్నదానం ఏర్పాటు చేసిన కార్తీక్ బాబుకు వృద్ధులు , వికలాంగులు ధన్యవాదములు తెలియజేసినారు.

# ముదిగొండ మండలం ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

పాలేరు, జూలై 5 ( నిజం చెపుతాం న్యూస్ ) ముదిగొండ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, వివిధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది.
జులై 07 తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముదిగొండ మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరావు మాదిగ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగినది.
ఎమ్మార్పీఎస్30సంవత్సరాలు పూర్తిచేసుకుని 31సంవత్సరం అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ, గ్రామాన మాదిగ పల్లెలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జండా దిమ్మలు ఏర్పాటు చేసుకొని ప్రతి గ్రామంలో పండగ వాతావరణం గా జరుపుకోవాలని ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలాలు ప్రజలకి తెలియపరచాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుండి నడవాలని పిలుపునివ్వడం జరిగినది.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరావు మాదిగ, ఎమ్మార్పీఎస్,



ఎంఎస్పీ, మండల అధికార ప్రతినిధి కట్టకూరి సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు యాండ్రాతి నాగరాజు మాదిగ, మేడిపల్లి గ్రామం ఎమ్మార్పీఎస్పీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వర్లు మాదిగ (కారు డ్రైవర్), బొడ్డు వెంకటేశ్వరావు ( ఆటో), మాదాపురం గ్రామ అధ్యక్షుడు పడిశాల గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలి

**- అధ్యక్షులు అల్లాడి జయరాజు**

భద్రాచలంజులై 5 (నిజంచెపుతాం న్యూ)స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి జయరాజు మాట్లాడుతూ.పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వటం లో ప్రభుత్వం విఫలం అయింది అని, డబల్ బెడ్ రూములు కావాలని దరకాస్తులు పెట్టుకున్న వారికి డబల్ బెడ్రూం ఇల్లు ఇవ్వకుండా ప్రభుత్వం మోసంచేసిందని, మనుబోతులు చెరువులో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఉపయోగ కారంగా లేవని, కావాలని కొంతమంది కి ఇచ్చిన గాని అక్కడ జనాలు ఉండటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.ఇల్లు లేని వారికి ఇల్లు ఇస్తే ఎక్కడైనా ఉంటారని ఇల్లు ఉన్నవారికి ఇల్లు ఇస్తే ఎలా ఉంటారని అన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల చిత్త చుద్ధి ఉంటే అర్హులైన వారికి జిల్లా కలెక్టర్ ద్వారా ఎంక్వైరీ చేసి మనుబోతుల చెర్వు లో నిర్మించిన



డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చెయ్యాలని జయరాజు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో దళిత ప్రజా సంఘం నాయకులు శాంతి రాజు, బర్లారామకృష్ణ ,రాజు ,మేరీ ,సామేలు యేసు,శీను, నాని తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**- జన్మదిన వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి**

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలకా నాగరాజు మాదిగలి**

బోనకల్, జూలై 5 నిజం చెపుత%శీ%మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ వేడుకలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పి ముఖ్య కార్యకర్తల సమావేశం మండల ఇంచార్జ్ తాటికొండ వెంకటరత్నం మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలకా నాగరాజు మాదిగ పాల్గొని మండలంలోని అన్ని గ్రామాల్లో జులై 7న ఉదయం 9 గంటల లోపల జెండా పండుగ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెస్



పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవ సలహాదారుడు తోటపల్లి సాల్మన్ రాజ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి తాళ్లూరి ప్రకాష్ మాదిగ, చిరునోముల ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మరికంటి గంగాధర్ మాదిగ, మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ పాల్గొన్న

# కళాకారులకు సమస్యలు పరిష్కరించాలి

హుజూర్ నగర్ జులై 5 నిజం చెపుతాం న్యూస్ ప్రభుత్వం గుర్తించి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రివర్యులకు అర్హులైన కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేయాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం అందించారు హుజూర్నగర్ కళాకారులురంగస్థలం సంక్షేమ సంఘం హుజూర్నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ ఆధ్వర్యంలోరాష్ట్ర సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ని రవీంద్ర భారతి లోని సాంస్కృతిక శాఖ కార్యాలయంలో హుజూర్నగర్ కళాకారులు కలసి కళాకారుల సమస్యల గురించి వివరించి వారికి గుర్తింపు కార్డులు పెన్షన్లు మరియు ప్రదర్శన ఇవ్వడానికి కావలసిన ఏర్పాట్లు చేయాలని మరియు అవసరమైన వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు కూడా ఇప్పించాలని మెమోరాండంసమర్పించినారుమంత్రి స్పందిస్తూ తప్పనిసరిగా కళాకారుల కోరికలు నెరవేరుస్తానని ముందుగా అర్హులైన వారికి గ్రామాల వారీగా సమీకరణ చేసి నిజమైన అర్హులైన కళాకారులకు పెన్షన్ ఇస్తామని ఆ తదుపరి గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామని తదుపరి కళాకారుల సంబంధించిన




విషయాలపై నిర్ణయాలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. కళాకారులందరూ ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు దొంత సత్యనారాయణ వెంకటేశ్వర్లు కష్టాల వీరబాబు నమ్మాలి శ్రీనివాస్ బెల్లంకొండ సైదులు బెల్లంకొండ రామ జోగి బత్తిని మల్లయ్య కే భద్రాచలం ఎం శీను రెక్కల రామిరెడ్డి మరియు లాజర్ ఇట్ట మల్ల వినోద్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# మార్కెట్ లో డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి....

**- జిల్లా అధికారి నాగయ్య**

నాగారం జులై 5. నిజం చెపుతాం ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా ఉద్యాన పట్టుపరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. శనివారం నాగారం మండలం నాగారం బంగ్లా లో పెసర సోమిరెడ్డి వ్యవసాయ క్షేత్రం లో మేఘ ప్లాంటేషన్ కార్యక్రమం లో భాగంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచిగా నీటి వసతి ఉన్న రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని తెలిపారు..ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగో వ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును. గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం



పొందవచ్చునని తెలిపారు. ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.. ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్నఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి డివిజన్ ఉద్యాన అధికారిని వి ప్రమిత,మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, ఫీల్డ్ ఆఫీసర్ పి అశోక్, క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, నాగరాజు, రైతులు కట్ట శేఖర్ రెడ్డి, గుంతకండ్ల సురేష్ రెడ్డి, ముత్యం రెడ్డి, జగదీష్ రెడ్డి, బాలాగాని సోమయ్య, మోహన్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, చీమల వెంకన్న,సోమ్లా, మంగమ్మ, భరత్ తోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు... సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు.ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడును తక్షణమే రద్దు చేయాలి

హుజూర్ నగర్ జులై 5 నిజం చెపుతాం న్యూస్ శ్రమ దోపిడి పాల్పడే పని గంటలు పెంచే ప్రయత్నం తిప్పికొట్టాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కార్మికులకు పిలుపునిచ్చారు హుజూర్నగర్ రైస్ మిల్ ఇండస్ట్రీ లో రైస్ మిల్ డ్రైవర్లు దిన కూలీలు హమాలీల సమావేశంలో రోషపతి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలని త్రిప్పి కొట్టాలని ఈ మధ్యకాలంలో మోటర్ బైక్ లకి టోల్ ఫీజు వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం సరైనది కాదు అన్నారు. ప్రతి ఒక్క కార్మికుడు సమ్మె లో పాల్గొని విజయవంతం చేయాలని కోరినారురాష్ట్రము లో పరిశ్రమ ప్రాంతమైన సిగాచి పరిశ్రమ లొ కార్మికుల బలిగొన్న పరిశ్రమల యాజమాన్యంనీ వెంటనే అరెస్ట్ చేయాలని కార్మికుల పరిశ్రమని భద్రతపై చెక్ అప్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్



మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న యాదవ్ కంకణాల రామయ్య దినకూలీల యూనియన్ అధ్యక్షులు స్వరూప సుకన్య దీనమ్మ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పదవి బాధ్యతలు స్వీకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కార్యక్రమంలో పాల్గొన్న హుజూర్ నగర్ బిజెపి నాయకులు

హుజూర్ నగర్ జులై 5 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావు పదవి బాధ్యతలు స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన హుజూర్ నగర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ మన సూర్యాపేట జిల్లాకు చెందిన నారపరాజు రాంచందర్ రావురాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనందుకు ఆనందం వ్యక్తం చేస్తూ సూర్యాపేట జిల్లాకు ఈ అవకాశం కల్పించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షా తో సహా జాతీయ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగానారపరాజు రాంచందర్ రావు



నాయకత్వంలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తాం అని తెలిపారు.

# జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలిహుజూర్ నగర్ జులై ఐదు నిజం చెపుతాం న్యూస్ అమరవీరుల స్మారక భవనంలో అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1991లో సరళీకరణ విధానాలు ప్రవేశపెట్టినప్పటి నుంచి దేశవ్యాప్తంగా ఇప్పటికి 22 కార్మిక దేశవ్యాప్త సమ్మెలు జరిగాయి. ప్రతి సమ్మెలోను కార్మికవర్గం పెరుగుతుందన్నారు జూలై 9న ఢిల్లీలోని 11 కార్మిక సంఘాల పిలుపుమేరకు జరిగే సమ్మె గత సమ్మెల కంటే భిన్నమైంది. కార్మికుల ప్రాథమికహక్కులు కేంద్ర, ప్రభుత్వం కబళించబోతున్నాయి. నాలుగు లేబర్ కోడ్ తెచ్చి బ్రిటీష్ కాలం నుంచి కార్మిక వర్గం 8 గం॥ల పనిదినం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కుతో సహా బోనస్, పి.ఎఫ్, ఇఎస్ఐ లాంటి చట్టాలన్ని పోరాడి సాధించుకున్నవే. కోవిడ్లో ప్రజలు గుప్పెట్లో తమ ప్రాణాలు కాపాడుకునే కాలం. సందడిలో సడేమియా అని పార్లమెంట్లో ఎటువంటి చర్చలు జరగకుండానే బిజేపి కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను ఆమోదించింది. 29. కార్మిక చట్టాలు రద్దుచేసింది. పెట్టుబడిదారులలాభాలు భారీగా పెంచుకోవడానికే ప్రస్తుత కార్మిక చట్టాలు ఆటంకంగా వున్నాయని రద్దుచేశారు. కార్మికులను బానిసల్లా పనిచేయించుకోవాలని భావిస్తున్నారుపారిశ్రామిక సంబంధాల కోడ్లో సమ్మె హక్కును హరించివేశారు. గతంలో కేవలం అత్యవసర సర్వీసులో మాత్రమే సమ్మెనోటీసులివ్వాలి. నేడు యూనియన్ వున్నా, లేకున్నా 14 రోజులు అన్ని రంగాల్లో కార్మికులు సమ్మె నోటీసులివ్వాలి, సమ్మెనోటీసు ఇచ్చినా సమ్మెచేయడానికి లేదు. సమ్మెచేస్తే చట్టవ్యతిరేకసమ్మె అవుతుంది. చట్టవ్యతిరేక సమ్మె చేసినందుకు కార్మికులు ఒక రోజు సమ్మెకు 8 రోజుల జీతం కట్ అవుతుంది. యూనియన్ గుర్తింపు, రిజిస్ట్రేషన్ రద్దు అవుతుంది. ఒకవేళ కొత్త యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలంటే 100 మంది మినహా ఉంటే



మాత్రమే ఆ రిజిస్ట్రేషన్ అమలవుతుందన్నారు, యజమానులు జీతాలు, బోనస్, పి.ఎఫ్, ఇఎస్ ఐ బకాయిలు చెల్లించకపోతే గతంలో జైలుకు పంపేవారు. కాని లేబర్ కోడ్ క్రిమినల్ చట్టాల సవరణల ప్రకారం యజమానులపై శిక్షలు ఎత్తివేశారు. నామమాత్రం జరిమానాలు వుంటాయియజమానుల ఇష్టారాజ్యం అవుతుంది. పోరాడే హక్కులు వుంటేనే యజమాని చట్టాలు అమలుచేస్తారు. ఏచట్టాలు అమలుచేయకుండా అమలు చేసే యంత్రాంగాన్ని ధ్వంసం చేశారు. యూనియన్లు పెట్టుకోవడం ఎంత కష్టమో చెన్నైలోని 'శాంసంగ్' (దక్షిణ కొరియా) కంపెనీలు చూశాం. దేశమంతా ఆందోళన చేస్తేగాని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో సంఘం రిజిస్ట్రేషన్ అయిందిఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు సంఘం పోటు లక్ష్మణరావు కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజ్ సూర్యనారాయణ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు రేపాకుల మురళి కెవిపిఎస్ జిల్లా నాయకులు తుమ్మ కొమ్మయోన అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు పాశం వీరబాబు డివైఎఫ్ఐ పట్టణ సహాయ కార్యదర్శి గొబ్బి అబ్బురం నకిన బోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనకదుర్గా కాళీమాతా ఆలయంలో వైభవంగా జరిగీన వారాహిదేవి నవరాత్రులు..

శేరిలింగంపల్లి, జులై 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో తొమ్మిది రోజులుగా వారాహిదేవి నవరాత్రుల ఉత్సవం ను ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్ ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నాని పంతులు మార్గ దర్శనంలో భక్త మహాశయులచే వైభవోపేతము గా భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తో ముగిసిన వారాహి దేవి నవ రాత్రుల కార్యక్రమం అనంతరం శనివారం రోజున అమ్మ వారి భక్తులు పల్లకి సేవా కార్యక్రమాలు కన్నుల పండుగ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ బి.ఎస్.ఎన్ సాయి , జనరల్ సెక్రటరీ శ్రావణ్ నాయుడు, బండారి మనోహర్ రాజ్, స్వామి,




సురేష్, రవి, శ్రీకాంత్ యాదవ్,అనోక్, నవీన్, తేజ, మన్నే ప్రకాశ్, సాయి ఆదిత్య లతో పాటు నాని పంతులు భక్త మహాశయులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో బోరు మోటారు మరమ్మతు

## - కాంగ్రెస్ యువ నాయకుడు కిషన్...

మాడ్గుల జూలై 05(నిజం చెపుతాం):మండలంలోని పలుగు తండాలో గత వారం రోజుల క్రితం తాగునీటి బోరు మోటర్ కాలిపోవడం వల్ల గిరిజనులు త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని



గ్రామస్తులు తండా పెద్దమనుషులకు సమాచార ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శి సమాచారం ఇచ్చి స్థానిక గిరిజన నాయకులు సొంత ఖర్చులతో బోరు మోటర్ మరమతు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాణావత్. మహేందర్ నాయక్.మేరావత్ కిషన్ సింగ్ నాయక్ ఇంద్రావతి రమేష్ నాయక్,గిరిజన యువకుల్లు పాల్గొన్నారు.

# హైడ్రాకు మరోసారి మొట్టికాయలు వేసిన తెలంగాణ హైకోర్టు

శేరిలింగంపల్లి, జులై 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుంది, ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా అంటూ హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు. సున్నం చెరువు వద్ద ఎలాంటి సర్వే నిర్వహించకుండా, నోటీసులు జారీ చేయకుండా, ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించి అక్రమ నిర్మాణాల పేరుతో ఇండ్లు కూల్చుతున్నారని హైకోర్టును ఆశ్రయించిన బాధితులు. ఈ పిటిషన్‌ను విచారిస్తూ అక్రమ నిర్మాణాలు కూల్చడానికి కూడా ఒక పద్ధతి ఉంటుందని, పిటిషనర్లు సమర్పించిన పత్రాల్లో ఎలాంటి తప్పులు లేవని తేల్చి చెప్పిన హైకోర్టు. సున్నం చెరువు పునరుద్ధరణకు అనుమతి కోరుతూ హైకోర్టుకు దరఖాస్తు చేయాలని, అప్పటివరకు సున్నం చెరువు వద్ద




ఎలాంటి కూల్చివేతలు చేపట్టొద్దని హైడ్రాకు అదేశాలు జారీ చేసిన హైకోర్టు.

# ది ట్రస్టుడ్ పావ్స్ షాప్ ప్రారంభోత్సవం.

శేరిలింగంపల్లి, జులై 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి కొండాపూర్ డివిజన్ ప్రభుపాద టౌన్ షీప్ లో ది ట్రస్టెడ్ పావ్స్ షాప్ శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ షాప్ యాజమాన్యం శ్రీనివాస్, హరీష్ మాట్లాడుతూ... మా షాప్ లో పెట్టు సంబంధించిన ప్రొడక్ట్స్ అన్ని లభిస్తాయి. 1. పెట్ ప్రొడక్ట్స్ 2. పెట్ బోర్డింగ్ 3. పెట్ క్లినిక్ 4. పెట్ గ్రోమింగ్ ఇలా చాలా ప్రొడక్ట్స్ మా దగ్గర లభిస్తాయి ఈ ప్రభుపాద టౌన్ షిప్ లో పెట్ సంబంధించిన షాపులు లేవు కాబట్టి మేము ఏరియాలో షాప్ ఓపెన్ చేసాము. పెట్ సంబంధించిన ప్రొడక్ట్స్ నాణ్యమైనవి తెచ్చి పెడతాము. మీరు ఈ ప్రొడక్ట్స్ వినియోగించుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రఘు,పొట్టి అనీల్, సురేష్, సందీప్, శివానంద్ రెడ్డి, కార్తీక్, ఏశ్వంత్, హరీష్, రఘు యాదవ్ తదితరులు పాలుగోన్నారు.




# ఘనంగా నాని పుట్టినరోజు వేడుకలు...

గండిపేట్, జూలై 05 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ సివిల్ కాంట్రాక్టర్ శ్రీపాల్ రెడ్డి (నాని) పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం లంగర్ హౌస్ లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. మహా కుంభమేళా యాత్ర కమిటీ, గోకర్ణ యాత్ర కమిటీ అధ్యక్షులు, లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్తా (జేవీఎస్), లంగర్ హౌస్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విప్పు మాతూర్, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి కృష్ణమూర్తి, పార్శి లక్ష్మణ్, మలిపెద్ది రాములయ్య, శంకర్, పాపారావు, ఆకారం నరసింహులు, మంచి కంటి నరసింహులు, ప్రశాంత్ కుమార్, సత్యం, సతీష్, సందీప్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర నూతన బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ను సన్మానించిన పూర్ణచంద్రరావు...

గండిపేట్ జూలై 5 (నిజం చెపుతాం): తెలంగాణ బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు పదవీ బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు మజ్జి. పూర్ణచందద్రావు కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# బాసర ట్రీపుల్ ఐటీకి 8 మంది విద్యార్థులు ఎంపిక

## - ప్రధానోపాధ్యాయులు లండం పర్వతాలు..

మాడ్గుల జూలై 05 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని పిఎం శ్రీ ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు మార్చిలో జరిగిన వార్షిక పరీక్షలలో 10వ, తరగతిలో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రీపుల్ ఐటీకి దరఖాస్తు చేసుకోగా శుక్రవారం సాయంత్రం విడుదలైన ఫలితాలలో దరఖాస్తు చేసుకున్న 8 మంది విద్యార్థులకు చోటు దక్కడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు ట్రీపుల్ ఐటీ బాసరలో సీట్లు దక్కించుకున్న రాజమోని అశ్విని, మారం సౌమ్యశ్రీ,పాలకూర్ల స్పందన, సామల రమ్యశ్రీ, మహమ్మద్ జునేద్,ఆకుతోట స్నోహిత్, ఆకుతోట స్రోహిత్,కేశమోని వైష్ణవి లను శనివారం పాఠశాల ఆవరణంలో విద్యార్థుల మధ్య తల్లిదండ్రులు,ఉపాధ్యాయ బృందం




విద్యార్థిని,విద్యార్థులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ మేరకు పాఠశాల ఉపాధ్యాయ బృందానికి గ్రామస్తులతో పాటు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# గుర్రం డెక్క ను తొలగించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ను కలిసిన భాజపా నాయకులు...

గండిపేట్, జులై 5 (నిజం చెపుతాం): లంగర్ హౌస్ చెరువులోని గుర్రపు డెక్క ను తొలగించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ను బిజెపి నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జియాగూడ కార్పొరేటర్ దర్శన్, పార్టీ సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, మజ్జి. పూర్ణచంద్రరావు లు మాట్లాడుతూ... లంగర్ హౌస్ చెరువులో గుర్రం డెక్క పెరిగిపోయి చెరువులో దోమలు వృద్ధి చెంది స్థానికంగా సాయంత్రం అయిందంటే దోమల బెడదతో ఉండలేని పరిస్థితి నెలకొందని వెంటనే చెరువులోని గుర్రపు డెక్క ను తొలగించి దోమల బెడదను అరికట్టాలని జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. గత సంవత్సర కాలంగా దోమల బెడదతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ కు పలు వినతి పత్రాలు అందించినప్పటికిని పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం సాయంత్రమైందంటే స్థానిక ప్రజలు దోమల బెడద నుండి తట్టుకోలేకపోతున్నామని వారు ఆరోపించారు.



దోమలు కుట్టి పెద్ద పెద్ద దద్దులు ఏర్పడుతున్నాయని, నిద్రలేని రాత్రులు ఏర్పడుతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమలు కుట్టడంతో చిన్నపిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే దోమల బెడదను అరికట్టాల్సిన అవసరం ఉందని జిహెచ్ఎంసి కమిషనర్ ను కోరినట్లు వారు తెలిపారు.

# స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ దే విజయం

**- బిఆర్ఎస్ జిల్లా నాయకుడు రెడ్డి కృష్ణారెడ్డి..**

మాడ్గుల జులై 05 ( నిజం చెపుతాం):ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్థానిక సమరంలో సబ్బండ వర్గాల ప్రజల మద్దతుతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాలు సాధించడం తథ్యమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు రెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.శనివారం ఆయన మాడ్గుల మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు,మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి హామీల అమలును తుంగలో తొక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు ఎప్పుడు ఓట్లు వస్తాయని ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతన్నలు సుభిక్షంగా ఉండడంతో పాటు ఇతర సామాజిక వర్గాలు ప్రజలకు సైతం ప్రభుత్వ పథకాలు అందాయని నేడు కాంగ్రెస్ సర్కార్ కోతల సర్కార్ గా ప్రజల ముందు దోషిగా నిలిచిందని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ మాడ్గుల మండలంలో కంచుకోటగా ఉందని కాంగ్రెస్ నాయకులు ఊకదంపుడు ప్రచారం చేసుకుంటున్నారే తప్ప గ్రామాలలో ఉండే కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు ప్రభుత్వ పథకాలు కోతలతో అమలు



అవుతుండడంతో ప్రజలనుంచి వ్యతిరేకతను మూట కట్టుకుంటున్నామని దాంతో పాటు పెద్ద లీడర్ల దారి ఎవ్వరి దారి వారిది కావడంతో ప్రత్యామ్నాయంగా బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని ఈ స్థానిక ఎన్నికలలో జడ్పిటిసి,ఎంపీపీ, స్థానాలను అత్యధికంగా కారు గుర్తు అభ్యర్థులు గెలుచుకోవడంతో పాటు గ్రామపంచాయతీలలో మెజార్టీగా సర్పంచ్ లను గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో చంద్రాయన్ పల్లి తాజా మాజీ సర్పంచ్ కసిరెడ్డి యాదిరెడ్డి, నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారం





జూలై 5 :నిజం చెపుతాం న్యూస్ వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం పడమట నర్సాపురం గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది శుక్రవారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీ లేళ్ల వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగిలాల్ నాయక్,మండల నాయకులు, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు గోపాల్ రెడ్డి తో పాటు బాదావత్ హరీష్ గోసు రామారావు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పలువురు స్థానిక నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుఈ సందర్భంగా లేళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపే గొప్ప కార్యక్రమమని కొనియాడారు "కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోంది పేదల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం సొంతిల్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గృహ నిర్మాణం చేపట్టి వారి చిరకాల స్వప్నాన్ని నెరవేరుస్తాం అని ఆయన అన్నారుమండల అధ్యక్షులు మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ద్వారా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారు ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారుమాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ,ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు నాణ్యమైన గృహాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారుఈ శంకుస్థాపన కార్యక్రమం స్థానికుల్లో హర్షం వ్యక్తం చేసింది తమకంటూ ఒక సొంతింటి ఆశ నెరవేరబోతుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసి,అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సామాజిక న్యాయ సమరభేరి ఎల్.బీ స్టేడియంలో భారీ సభకు తరలిన మియాపూర్ ప్రతినిధులు..

శేరిలింగంపల్లి, జులై 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం, హైదరాబాద్‌లో నిర్వహించనున్న "సామాజిక న్యాయ సమర భేరి"మహాసభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ల పిలుపు మేరకు తరలిన మియాపూర్ ప్రతినిధులు ఈ విశిష్ట సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో మియాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యలమంచి ఉదయ్ కిరణ్, వీరమల్ల వీరేందర్ గౌడ్,తాండ్ర రాంచందర్ గౌడ్, దోర్నాల రవి కుమార్ గౌడ్, శంకర్, కృష్ణ, నవీన్, వినోద్, తులసి, వంశీ, రత్నాచారి, సురేష్, రాజు,విజయ్ ఇతర ప్రముఖ కార్యకర్తలు మరియు మహిళా నాయకురాళ్లు సమావేశ ప్రాంగణానికి పార్టీ శ్రేణులు అంకిత భావంతో తరలివచ్చారు.ఇది సామాజిక న్యాయం



సాధనలో ఒక మైలురాయి కానుంది. కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నీ వర్గాల ప్రజలకు సామాజిక న్యాయ పద్దతి లో అవకాశాలు కల్పించి వారి భాగస్వామ్యంను చట్ట సభలో, శాసన సభ లలో మున్సిపల్, గ్రామ పంచాయతీ లలో ఒక విప్లవాత్మక మార్పు తీసుకు వస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# ఆఫీసర్ల అవినీతికి లంచగొండితనానికి బలి అవుతున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు

**- ఆఫీసులలో జరిగే లంచగొండితనానికి ఆ కార్యాలయ అధికారిని బాధ్యుని చేయాలి**

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**



గరిడేపల్లి జులై 5(నిజం చెపుతాం)ప్రభుత్వానికి సంబంధించిన అన్ని విభాగాలలో పని చేసే అధికారులు తమ లంచగొండితనానికి అవినీతికి అడ్డగా ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను వాడుకొని వారిని బలిపశువులను చేస్తున్నారని, అలా కాకుండా ఏ ఆఫీసులో అయితే అవినీతి జరుగుతుందో, లంచగొండితనం జరుగుతుందో, ఆ కార్యాలయ ప్రధాన అధికారినే బాధ్యులుగా చేసి అతని పైనే కేసు నమోదు చేసి అతనినే విచారణ చేయాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని, మరియు అవినీతి నిరోధక శాఖ అధికారులను కోరారు. శనివారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అవినీతి చేసిన అధికారులు సేఫ్ గా ఉంటూ, పై అధికారుల మెప్పు కోసం, వారు చెప్పిన విధంగా చేసి ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు బలి అవుతున్నారని, వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆయన అన్నారు. తనపై అధికారులకు తెలియకుండా, ఆ అధికారులకు చెప్పకుండా అవినీతి చేసెంత, లంచం పైసలు తీసుకునేంత ధైర్యం అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ఉంటుందాని ఆయన ప్రశ్నించారు. పై అధికారులు చెప్తేనే, వారి ఆజ్ఞ ప్రకారమే,వీరు ఆ విధంగా పైసలు తీసుకొని, లంచం తీసుకొని, తీసుకున్న పైసలు అధికారులకు తిరిగి ఇవ్వటం అనేది మనందరికీ తెలిసిన విషయమేనని, జగమెరిగిన సత్యం అని, అయినా కూడా చిరు ఉద్యోగులైన ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను బలి పశువులను చేయటం ఏ విధంగా న్యాయమవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వము మరియు అవినీతి నిరోధక శాఖ అధికారులు ఇక ముందు లోతుగా పరిశీలించి, ఏ కార్యాలయం లో అయితే లంచం కేసులు నమోదయితాయో, ఆ కార్యాలయ అధికారినే బాధ్యులు చేసి అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేయాలని, తుమ్మితే వుండిపోయేలాంటి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను బలి చేయవద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఎక్సైజ్ పోలీసుల చేతికి చిక్కిన గంజాయి చాక్లెట్లు గంజాయి విలువ 3.5 లక్షలు

**- ఎక్సైజ్ పోలీసుల చేతికి చిక్కిన గంజాయి చాక్లెట్లు గంజాయి విలువ 3.5 లక్షలు**

**- షాద్ నగర్ మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి వెల్లడి**



షాద్ నగర్ జులై 5 (నిజం చెపుతాం)బీ వలస కార్మికులే టార్గెట్ గా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని గంజాయి కి బానిసలను చేస్తూ పరిశ్రమలలో కార్మికులుగా పనిచేయడానికి వచ్చిన వ్యక్తులకు ఇబ్బడి ముబ్బడిగా గంజాయి అమ్ముతున్న అక్రమ వ్యాపారిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి లక్షలాది రూపాయల విలువైన గంజాయిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి ఉజ్వల రెడ్డి వివరించారు. షాద్ నగర్ ఎక్సైజ్ పోలీసు శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడ పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులుగా నివసిస్తున్న వారికి గంజాయి వికరించేందుకు నందిగామ సమీపంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద ఒక చిన్న హోటల్ మరియు కిరాణం వ్యాపారం నిర్వహిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన పింటూ సింగ్ అనే వ్యక్తి ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాల నుండి గంజాయిని తీసుకువచ్చి గుట్టు చప్పుడు కాకుండా పలు కంపెనీలలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు వాటిని అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. వారం రోజులు పాటు నిఘా ఉంచి శనివారం సదరు వ్యక్తిని పట్టుకొని నిందితుని వద్ద 2.250 కిలో గ్రాముల ఎండు గంజాయి, 9.13 కిలోగ్రాముల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయి మరియు గంజాయి చాక్లెట్ల విలువ సుమారు 3.5 లక్షల వరకు ఉంటుందని ఆమె తెలిపారు. అరెస్టు చేసిన నిందితుని పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని, విచారణ అనంతరం కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఎక్సైజ్ దాడుల్లో నందిగామ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సునీత, షాద్ నగర్ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, ఎక్సైజ్ పోలీసులు రవి, సుధీర్, వినోద్, రాజయ్య, రోహిత్ తదితరులు పాల్గొన్నారు..

# సూర్యాపేట జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా ఆలకుంట్ల బాలకృష్ణ

నాగారం జూలై 5. నిజం చెపుతాం సూర్యాపేట జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా ఆలకుంట్ల బాలకృష్ణ ను నియామకం చేసిన ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి. శనివారం నారాయణగూడ ఐ ఎన్ టి యు సి ఆఫీసులో రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం తీసుకోవడం జరిగినది. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ మంత్రి వర్యులు దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యే మందుల శామ్యూల్, ఉత్తం పద్మావతి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, డిసిసి చెవిటి వెంకన్న యాదవ్, కృతజ్ఞతలు తెలియజేసినసూర్యాపేట జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ. అనుబంధ ఉన్నటువంటి యూనియన్ల సంఘటిత అసంఘటిత




కార్మికుల న్యాయమైన హక్కుల కొరకు ఐఎన్టీయూసీ ద్వారా పోరాటం చేస్తూ వారి డిమాండ్లను సాధించుకోవడానికి కృషి చేస్తానని తెలిపినారూ

# తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పాతపుల పేరు మీద రైతులు కూలీల పేదల డబ్బులను హోల్ లో పెట్టొద్దని సిపిఎం ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ కు వినతి

**- మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, మండల నాయకులు వర్షపొంగు వీరన్న, గ్రామ శాఖ కార్యదర్శి పోల పొంగ ముత్తయ్య, నాగేశ్వరరావు, రమేష్,**

తిరుమలాయపాలెం జూలై 5 నిజం చెప్పుతం న్యూస్,, తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో రైతుబంధు డబ్బులు పెన్షన్లు వికలాంగు వితంతువులకు వచ్చేటువంటి డబ్బుల్లో పాత అప్పుల పేరు మీద హోల్ లో పెట్టి దానిని నిరసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ కు మెమోరన సమర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాలు దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ రైతు వ్యవసాయం కోసం ప్రభుత్వం రైతుబంధు డబ్బులు వేస్తే ఉర్దూలో వికలాంగులు వితంతువులకు బతకడం కోసం బ్యాంకు అకౌంట్ లో పడితే ఆ యొక్క డబ్బులను హోల్ లో పెట్టి ఇబ్బంది పెట్టడం అన్యాయమని ఇప్పటికైనా ఆ చర్యలను మానుకొని ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు వందల కోట్ల రూపాయలు కార్పొరేట్ సంస్థలు కార్పొరేటర్లకు ప్రభుత్వం దోచిపెడుతున్న బ్యాంకులకు కోట్ల



రూపాయలు ఎదగొడుతున్న బడ పెట్టుబడుదారులను పట్టించుకోని ప్రభుత్వాలు పేదల కన్యాయం చేయడం దారుణమని ఇప్పటికైనా మానుకో పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వర్షపొంగు వీరన్న సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పోలపొంగ ముత్తయ్య మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు తంగెళ్ల రమేష్ ప్రజలు పాల్గొన్నారు

# పర్యావరణం కాపాడే బాధ్యత అందరిదీ

**- కుల మత ప్రాంతాలకు అంతితంగా మొక్కలు నాటాలి**

తలమడుగు జులై 05 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : ప్రధాని నరేంద్రమోడీ ఇచ్చిన ఏక్ పేడ్ మాకే నామ్ పిలుపు లో భాగంగా తలమడుగు పిఏసీయస్ లో మొక్కను నాటారు వైస్ చైర్మన్ నల్ల పద్మాకర్ రెడ్డి సీఈఓ మోతె శ్రీనివస్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన జీవితంలో అమ్మ ముఖ్యమైన వ్యక్తి అమ్మ తర్వాతే అన్ని మనల్ని పెంచిన అమ్మకు జ్ఞాపకంగా గుర్తుగా అమ్మ గౌరవనికి గుర్తుగా ప్రతి ఒక వ్యక్తి చెట్టు నాటలని అమ్మ మనల్ని ఎలా పెంచి పెద్ద చేసిందో అదే తరహాలో నాటిన మొక్కను కూడా సంరక్షించి పెద్దగా చేసే వరకు కాపాడి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని ప్రస్తుతం ప్రకృతి కాంక్రీట్ జంగిల్ గా మారుతుంది పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అడవులని పచ్చదనం కోల్పోతున్న వాతావరణం ను కాపాడాల్సిన



బాధ్యత మన మీద ఉన్న ఈ విపత్కర తరుణంలో రాజకీయాలకు కుల మత ప్రాంతలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించే బాధ్యత తీసుకోవాలని అన్నారు చెట్టు పెట్టడమే కాదు ఆ చెట్టును సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు వీరి వెంట సిబ్బంది సత్యనారాయణ తదితరులు ఉన్నారు

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 05 (నిజం చెపుతాం) పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదని మొక్కలు నాటి పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్య నగర్ పార్కులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యతగా మొక్కలు నాటడమే కాదు, వాటిని రక్షించడంలో కూడా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా నీరు పోయాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భాగ్యనగర్, శాంతినగర్ ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపయోగించని పార్కులను అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి పి. రామారావు, నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ కార్మికులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి కీ సెలెక్ట్ అయినా మెస్రం కళ్యాణి



తలమడుగు జులై 05 ( నిజం చెపుతాం ప్రతినిధి ): ఇటీవల ఎస్సెస్సి తలమడుగు మండల టాపర్ గా నిలిచినా మెస్రం కళ్యాణి ట్రిపుల్ ఐటి బాసర సీట్ సాధించడం జరిగిందని మండల విద్యాధికారి వెంకట్ రావ్ తెలిపారు రాష్ట్రము లోనే అత్యంత ప్రతిష్టత్మకమైన ట్రిపుల్ ఐటి లో సీట్ సాధించడం చాలా ఆనందం గా గర్వకరణంగా ఉందని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటి సీటు సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు గ్రామస్థులు కళ్యాణిని అభినందించారు.భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకక్షించారు

# భక్తిశ్రద్ధలతో ఘనంగా పీర్ల ఊరేగింపు !!



జన్నారం,జులై 05,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామంలో పీర్ల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మోహర్రం ను పురస్కరించుకుని శనివారం మండలంలోని మురిమడుగు గ్రామంలో నిర్వాహకులు పీర్లను గ్రామంలోని అన్ని వీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య ఘనంగా ఊరేగించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు.మత సామరస్యానికి ప్రతీక మోహర్రం పండుగ అని నిర్వాహకులు వెల్లడించారు.ఇట్టి కార్యక్రమంలో నిర్వాహకులు,భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ ఎదుట మత్స్య కార్మికుల ఆందోళన



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 05 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామానికి చెందిన మత్స్య కార్మికులు శుక్రవారం సాయంత్రం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ముందర ధర్నా నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కాల్వ గ్రామానికి చెందిన మత్స్య కార్మికుల ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మా యొక్క జీవనపుది దెబ్బతీస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ స్వర్ణ వాగు తో పాటు చెక్ డ్యామ్ లో మహారాష్ట్ర కు చెందిన వ్యక్తులు చేపలు పడుతూ నా యొక్క జీవన ఉపాధి దెబ్బతీసే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారికి వారి గోడు వెల్లబోసుకున్నారు అదేవిధంగా మత్స్య శాఖ అధికారి వెంటనే వారిపై చర్యలు చేపడతామని చెప్పడంతో ధర్నా విరమించారు

# జన్నారం ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ బదిలీ !!

జన్నారం,జులై 05,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ సాధారణ బదిలీలో భాగంగా జన్నారం బ్రాంచ్ నుండి బెల్లంపెల్లి బ్రాంచ్ కి మేనేజర్ గా వెళ్లనున్నారు.ఆయన స్థానంలో సోమవారం రోజున నూతన మేనేజర్ భాద్యతలు స్వీకరించనున్నారు.మండలంలోని పలు గ్రామాల ఖాతాదారులు వచ్చి బ్యాంకు మేనేజర్ యొక్క సేవలు మరువలేనివని కొనియాడారు.ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణమే సమస్యలు పరిష్కరించేవారని ఖాతాదారులు అన్నారు.ఎస్బీఐ బ్యాంకులో సేవలు త్వరగతిన అందుతున్నాయని,బ్యాంక్ మరింత అభివృద్ధి చెందాలని ఖాతాదారులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఖాతాదారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

**- ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు,**






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 5 ( నిజం చెపుతాం )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం ఎస్ కే ఎన్ కళాక్షేత్రం డాక్టర్ కృష్ణ కుమారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, దశావతార శబ్దం, శుక్లమ్ భరధరం, కంజదళాయతాక్షి, అదిగో అల్లదిగో, పలుకే భాగరమాయెనా, కాదనకుతల తిల్లాన, శ్రీ విఘ్నారాజం భజే, తరంగం గరుడ గమన, మహాగణపతిమ్, బాలకనకమయి, ఒకపరికొకపరి, కులుకగనడవరో మొదలైన అంశాలను సాన్విశ్రీ, సంవేదశ్రీ,వేదం వర్ణిత్, వరుణ్య, హరియా, దక్షత, నిశ్చల , రిషిత శ్రీ, శ్రీ ధాత్రి, జయని, లక్ష్మి మనస్వి, ఆశ్రిత, పునర్విక, లోకపావని, దర్శిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ముఖ్య అతిధులుగా ప్రముఖ అంత్య గురువు పసుమర్తి శేషు బాబు విచ్చేసి కళాకారులను అభినందించారు.

# స్వచ్ఛత - పచ్చదనం - ఆరోగ్యంపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్






ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 05 (నిజం చెపుతాం)రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో శానిటేషన్, మిషన్ భగీరథ, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నివారణ వంటి కీలక అంశాలపై సమగ్ర%శీ%గా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరాలో ఆటంకం ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి గ్రామంలో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తడి-పొడి చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించాలన్నారు. వనమహోత్సవంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఒక వ్యక్తి ఒక మొక్క అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సరఫరా, శానిటేషన్, మొక్కల నాటింపు కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తామన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ, మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రతివారం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, మొక్కల సంరక్షణకు గ్రామస్థాయిలో బాధ్యతలు అప్పగించాలన్నారు. పరిశుభ్రత, మంచి నీటి వినియోగం, పచ్చదనం పెంపుతో ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ నాగవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్-పరమేశ్వర్ రెడ్డి

**- వెనుకబడిన వర్గాల కోసం పోరాడిన దార్శనికుడు బాబూజి**

**- హబ్సిగూడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఆవిష్కరణ**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ జులై 5 ( నిజం చెపుతాం) దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. హబ్సిగూడ చౌరాస్తా లో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ బాబూజీ అని ప్రేమగా పిలుచుకునే వారని బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలన దక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. అంతటి మహనీయుని విగ్రహం ఆవిష్కరణలో పాల్గొనడం తన అదృష్టమని అన్నారు. అనంతరం జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్ ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి అంబేద్కర్ సంఘం నాయకులు చింతల బాబు, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ నాయకులు హెచ్ ఆర్ మోహన్ డివిజన్ ప్రధాన-కార్యదర్శి ధర్మేంద్ర నాయక్(ధర్మా) ,హబ్సిగూడా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజన్న ,ధర్మారాజు , రాజు,సాయి కిరణ్, విశాల్,ఎండీ.జవీధ సాయి, తదితరులు పాల్గొన్నారు..

# బాలాంజనేయ స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ

**- ముఖ్యఅతిథిగా పిల్లి నాగరాజు ముదిరాజ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 5 (నిజం చెపుతా%శీ%) ఉప్పల్ రింగ్ రోడ్డులోని బాల ఆంజనేయస్వామి మందిరం దగ్గర అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ముదిరాజ్ పాల్గొని లింగంపల్లి ప్రభాకర్ (పాపి) కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేశారు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ఉప్పల్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది

# నాన్ బేలబుల్ వారెంట్ ఫ్రీ కమిషనరేట్ గా రాచకొండ..




**- 30రోజుల్లో నాన్ బెలబుల్ వారెంట్ కేసులను పరిష్కార దిశగా రాచకొండ పోలీసులు.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 5 (నిజం చెపుతాం) ఉప్పల్ ఎస్వీఎం గ్రాండ్ లో జరిగిన సమావేశంలో రాచకొండ కమిషనరేట్ సుదీర్ బాబు మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో 50,249పిటి కేసులు ట్రయిల్స్.కోర్ట్ నుండి నోటిసులు వచ్చిన గైర్హాజరు అవుతుండడంతో నాన్ బేలేబుల్ వారెంట్ జారీ అవుతున్నాయి నేరస్థులు బయట తిరిగి మళ్ళీ నేరాలకు పాల్పడుతున్నట్లు రాచకొండ పోలీసుల విచారణలో వెల్లడి అయ్యిందని రాచకొండ కమిషనరేట్ పరిధిలో జీరో నాన్ వేరేబుల్ వారంటీని చెయ్యడమే లక్షంగా ముందుకు సాగము. గత ఏడాదిలో 1088 పెండింగ్ నాన్ బెలబుల్ వారంటీ కేసులున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నాటికి 2847 కేసులు ఉన్నాయి కోసం 9 ప్రత్యేక బృందాలను ఏర్పాటు. కేసుల్లో ఏపీ,మహారాష్ట్ర, రాజేస్తాన్ లో నిందితులు ఉన్నారు 30రోజుల్లో 2024 మంది నిందితులను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు మిగిలిన 823నిందితులకు కోర్ట్ నోటిసులు జారీ చేయాల్సి ఉంది. 1408మందిపై 2023వరకు దీర్ఘకాలిక నాన్ బిలేబుల్ జారీ అయి ఉన్నాయి.. అందులో 52మంది మరణించారు.. మిగిలిన నిందితుల కేసులో కోర్టులో ట్రయిల్స్ నడుస్తున్నాయి. కేసుల్లో 14మంది జైల్లో ఉన్నారు.. పరారీలో ఉన్న 13మంది కోర్టులో హాజరిపరిచిన పోలీసులు నలుగురిపై డ్రగ్స్ కేసులున్నాయి.. కోర్టులో నిందితులపై విచారణ కొనసాగుతుందని అన్నారు



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జులై 5 (నిజం చెపుతాం)దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసినడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం హబ్సి గూడ చౌరస్తా లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎం ఆర్ పి ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ తో కలిసి పాల్గొనడం జరిగింది.%ఎ%ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉ పప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గౌతం కుమార్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మి నారాయణ, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, కైలాష్ పతి గౌడ్ సీనియర్ నాయకులు డాక్టర్ చారి,సోమిరెడ్డి కాలేరు జై నవీన్ మనోహర్ నవీన్ దినేష్, నరేంద్ర రాజు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం

**- రాచకొండ సిపీ సుధీర్ బాబు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జులై 5 (నిజం చెపుతాం)నిత్యం సమాచార సేకరణతో వృత్తిపరమైన ఒత్తిడిని ఎదుర్కొనే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పేర్కొన్నారు. తాను గతంలో ఇచ్చిన హామీ మేరకు మేడ్చల్ జిల్లాలోని జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు త్వరలోనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. శనివారం ఉప్పల్ ఎస్ వి ఎం గ్రాండ్ హోటల్ లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ అనంతరం టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జర్నలిస్టులు ఆయనను కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు తగిన ఏర్పాటు చేయాల్సిందిగా మల్కాజ్గిరి జోన్ డీసీపీ పద్మజా రెడ్డి ని కోరారు. వైద్య శిబిరంలో పాల్గొనదలచిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులతో కూడిన జాభితాను సిద్ధం చేసి తనకు




సమర్పించాలని కోరారు. డిసిపి పద్మజా రెడ్డి మాట్లాడుతూ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు త్వరలోనే జర్నలిస్టు కుటుంబాలకు మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా హెల్త్ కమిటీ సభ్యుడు కే చంద్రమౌళి, ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లా మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కిషోర్, నరోత్తం రెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# త్యాగాలకు ప్రతీక మొహర్రం...





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 5 ( నిజం చెపుతాం )మొహర్రం సందర్భంగా కర్బాలా యుద్ధంలో ప్రాణ త్యాగాలు చేసిన వారిని తలచుకుందాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ నాచారం రోడ్ వద్ద గల చాంద్ పాష దర్గా లో జరిగిన మొహర్రం వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన వారి త్యాగ నిరతిని కొనియాడదాం. మొహర్రం వందనాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, ఆశు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన:ఇంజ మహేష్

రాజపేట,జులై 5(నిజంచెపుతాం) ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పిజ్జా మహేష్ మాదిగ శనివారం రాష్ట్ర రోడ్డు%ఙ% భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను వారి నివాసాల్లో మర్యాదపూర్వకంగా కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి ప్రసాదన్ని అందజేశారు. మంత్రులను కలిసిన వారిలో కార్తిక్ ,బ్రహ్మచారి తదితరులు ఉన్నారు.



# ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి:ఎంఏ ఇక్బాల్

**- జులై 13, 14 తేదీల్లో గద్వాల్ పట్టణంలో రాష్ట్రస్థాయి సభలు.**

ఆలేరు జూలై 5 (నిజం చెపుతాం)జూలై 13,14 తేదీల్లో గద్వాల్ పట్టణంలో జరగనున్న ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ. ఇక్బాల్ మాట్లాడుతూ ఆవాజ్ సంస్థ రాష్ట్రంలో మైనారిటీ ప్రజల సమస్యలపై విశాల ప్రాతిపదికన పనిచేస్తోంది.పేదరికం, నరక్షరాస్యత,నిరుద్యోగం,వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకికత,ప్రజాస్వామ్యం,రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతోంది అని అన్నారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మైనార్టీల ఇండ్లు బుల్డోజర్లతో కూల్చడం,మత విద్వేషాలు వ్యాప్తి చేయడం,రాజ్యాంగంపై దాడులు చేయడం వంటి విషయాలను ప్రజల దృష్టికి తీసుకురావాలన్నదే ఈ మహాసభల ఉద్దేశం అని పేర్కొన్నారు.ఈ సభల ద్వారా మైనార్టీల అసలు వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలనీ,మతసామరస్యం,లౌకికవాదాన్ని ముందుకు



తీసుకెళ్లి ప్రజల మధ్య సోదరభావం పెంపొందించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే.లతీఫ్,జిల్లా నాయకులు ంఏ.మతిన్,ఎండి.అఖిల్,ఎండి.బద్రుద్దీన్,ఎండి.యూసుఫ్,ఎండి.అఫ్రిది,ఎండి.ఇమ్రాన్,ఎండి షబ్బీర్,ఎండి.అమీర్, ఎండి.నయీమ్,ఎండి.హర్షద్,ఎండి.యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ కార్యకర్త మృతి

**- మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఉత్తంకుమార్ రెడ్డి :**

**- స్పాట్లో 500000అందజేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

నకిరేకల్ జులై 5 ( నిజం చెపుతాం ) శుక్రవారం హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ మీటింగ్ కు వెళ్లి వస్తుండగా మార్గమధ్యలో కట్టంగూరు మండలం పామనగుండ్ల గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం చెన్నై పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొర్రి శ్రీను మృతి చెందాడు నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీను మృతదేహాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు వారి కుటుంబానికి వారి కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు



ప్రస్తుతం తన సొంతంగా ప్రభుత్వం పరంగా కలిపి పది లక్షల రూపాయలు అందజేస్తానని తెలిపారు వెంటనే 5 లక్షల రూపాయలు అందజేశారు

# మహాత్మా జ్యోతిభా ఫులే పాఠశాల, తహశీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





ఆలేరు జూలై 5 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక మహాత్మా జ్యోతిభా ఫులే రెసిడెన్షియల్ పాఠశాలను మరియు తహశీల్దార్ కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు,భోజన పదార్థాల నాణ్యత,హాజరు నమోదు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.విద్యార్థుల అభ్యాస స్థాయి,గుణనిల్వలపై ఆరా తీశారు.తదుపరి తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు అందుతున్న సేవల పట్ల ఉద్యోగుల విధి నిర్వహణను పరిశీలించారు.పాలనా తీరులో పారదర్శకత,వేగవంతమైన సేవలందించాలంటూ తగు సూచనలు ఇచ్చారు.అధికారులతో మరియు సిబ్బందితో మాట్లాడి అవసరమైన మార్పులపై సిఫారసులు చేశారు.

# కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు

రాజపేట,జూలై 5(నిజంచెపుతాం)బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ రాజాపేట మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అర్చకులు రామకృష్ణ శర్మ,కేసీఆర్ పేరు మీద అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ మాట్లాడుతూ.. అనారోగ్యం కారణంగా సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు చేసినట్లు ఆయన వెల్లడించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ కేసీఆర్ కు ఉంటాయన్నారు. తెలంగాణ కోసం నిరంతరం పరితపించే నాయకుడు కేసీఆర్ అని వెల్లడించారు. 2028లో తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఉపేందర్,మండల ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల



జశ్వంత్, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, మొలుగు సోమలింగం, పీఏసీఎస్ డైరెక్టర్ జన్నపల్లి ప్రభాకర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల యువ నాయకుడు సగ్గు అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి రోటరీ క్లబ్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 04(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ ఉద్యోగులకు పరిసర ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరము యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో రోటరీ క్లబ్ వారు ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి భువనగిరి రోటరీకిల అధ్యక్షులు పలుకుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా హనుమంత రావు జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఆ తర్వాత అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి,భాస్కరరావు, డి.ఆర్డి అధికారి నాగిరెడ్డి,డిఎం అండ్ హెచ్.ఓ కార్యదర్శి తవిటి వెంకట నారాయణ అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని హరిహర ప్రసాద్ స్థాపక సభ్యులు శెట్టి బాలయ్య యాదవ్,ప్రకాష్ రెడ్డి,తెంపల్ల బుచ్చిరెడ్డి, మాజీ అధ్యక్షులు కలిపి నరసింహారావు మాజీ కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, వందర్ శ్రీనివాసరావు,గౌరవ రోటే రోటరీ సభ్యులు హాజరై నారు.యశోద హాస్పిటల్ కు చెందిన పదిమంది వైద్యుడు వైద్యుల బృందం తమ సిబ్బందితో కలిసి అన్ని వైద్య పరీక్షలను నిర్వహించారు దీనిలో కలెక్టర్ కార్యాలయం చెందిన అధికారులు మరియు ఉద్యోగులు కూడా ఉన్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎవరు ఏ వృత్తిలో ఉన్న ఆరోగ్య పరిరక్షణ అనేది



ముఖ్యమని ఇవాళ కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులకు ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ ను అధ్యక్షులు పలువుల నాగేశ్వరరావు కలెక్టర్ అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు క్లబ్ నుండి మరెన్నో ఆశిస్తున్నామన్నారు. రోటరీ క్లబ్ ప్రజాసేవలో సఫలీకృతం అయినందుకు వారు అభినందనలు తెలియజేశారు. రోటరీ 3150 గవర్నర్ నామిని శ్రీ హరిహర ప్రసాద్ మాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా ఒక అగరగాని సేవా సంస్థగా రోటరీ క్లబ్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రస్తావించారు పల్స్ పోలియో నిర్వహణలో రోటరీ క్లబ్ ప్రపంచంలోనే అగ్రహారంగా ఉందని అన్నారు.

# దాసరి కార్తీక్ రెడ్డి పథకాల సాదింపులో దిట్ట

మోటకొండూరు: జూలై 05(నిజం చెపుతాం) మోటకొండూరు మండలంలోని తేర్యాలకు చెందిన దాసరి ఎల్లారెడ్డి అరుణ దంపతుల ముద్దు బిడ్డ దాసరి కార్తీక్ రెడ్డి చదువులతో పాటు ఆట పాట విలు విద్యలలో దిట్ట అని పేరు సంపాదించారు.గచ్చిబౌలి స్పోర్ట్స్ షూటింగ్ రేంజ్ వేదికగా జరిగిన 11వ తెలంగాణ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో వెండి పథకం సాధించి నల్లగొండ ఎం పి కుందూరు రఘువీరారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.50 మీటర్ల రైఫిల్ షూటింగ్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరుస్తూ రెండో స్థానం లో నిలిచాడు. దాదాపు పదిహేను రోజుల పాటు జరిగిన ఈ పోటీలో 1200 మంది యువ షూటర్లు పోటీపడ్డారు అందులో కార్తీక్ రెడ్డి 50 మీటర్ల రైఫిల్ పోటీలో రెండోవ స్థానంలో గెలుపోంది అందరిని అబ్బురపరిచాడు.ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో జరిగిన 135 ఇండియా ఓపెన్ నేషనల్ జూనియర్ రైఫిల్ పోటీల్లో తెలంగాణకు చెందిన దాసరి కార్తీక్ రెడ్డి మంచి



ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించారు,50 మీటర్ల ప్రోన్ రైఫిల్ జూనియర్ మెన్ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తూ కార్తీక్ రెడ్డి 3వ స్థానం దక్కించుకుని తల్లి దండ్రులకు,తెలంగాణా కు పేరు ప్రతిష్టలు తేవడం పట్ల కోచ్ సందీప్ మరియు పలువురు కార్తీక్ రెడ్డిని అభినందించారు.

# మైనర్ బాల బాలికలు మోటార్ వెహికల్స్ నడపడం చట్టరీత్యా నేరం






## - అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ఏం.రఘు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాం)మోటార్ వెహికల్ యాక్సిడెంట్ చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్/న్యాయవాది ఎం రఘు అన్నారు ఈ చట్ట ప్రకారం ఎవరైనా వాహనాలు నడిపితే 25 వేల రూపాయల జరిమానా మూడు సంవత్సరాల జైలు శిక్ష తల్లిదండ్రులకు విధించబడుతుంది అని తెలియజేశారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, ఆదేశాలనుసారం శనివారం వనపర్తి జిల్లా,కేంద్రంలో మాస్టర్ మైండ్ విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ అదేవిధంగా బాల్యవివాహాల చట్టం, సైబర్ క్రైమ్స్ గురించి తెలియజేశారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గౌతమ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు క్రొత్త కుల దృవీకరణ పత్రాలు జారీ చేయాలి

## - గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ఎస్సీల్లోని 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించి ఏప్రిల్ మాసంలో జీవో 33 ను జారి చేసినప్పటికీ, నేటి వరకు కూడా ఎస్సీ వర్గీకరణ ప్రకారము, ఎస్సీ లోని 59 ఉప కులాలకు మూడు గ్రూపులుగా, క్రొత్త కుల దృవీకరణ పత్రాలను జారీ చేయడంలో అలసత్వం ప్రదర్శించడాన్ని నిరసిస్తూ, తక్షణమే ఎస్సీల్లోని మూడు గ్రూపుల ప్రకారం ఆయా కులాలకు క్రొత్త కుల దృవీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు.ఎస్సీ అభ్యర్థులకు నూతన కుల దృవీకరణ పత్రాలను జారీ చేయుటకు, వనపర్తి జిల్లాలోని 15 మండలాలకు సంబంధించిన ఎమ్మార్వోలకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతూ గద్వాల కృష్ణ,మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా



అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి. వెంకటేశ్వర్లుతో చర్చించి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో బొరెల్లి వెంకటయ్య ఎం. ఈ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు తగుల సివిల్ కుమార్ ఎం.ఈ.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, గంధం దాసు ఎం. ఈ. ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# భారత దేశ వికాసం జిల్లాలు, రాష్ట్రాల వికాసం పైనే ఆధారపడి ఉంటుంది...






## - నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి న్యూఢిల్లీ అరవింద్ కుమార్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాం)కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ముఖ్యంగా ప్రజలకు తాగు, సాగు నీరు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అందుతుంది, వాటి నాణ్యత ప్రమాణాలు ఎలా వున్నాయి అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు న్యూఢిల్లీ నుండి కేంద్ర కమిటీ శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ ద్వారా కమిటీ బృందాలను ఏర్పాటు చేసి దేశంలోని ఆయా రాష్ట్రాల్లో పర్యటించి జల్ జీవన్ మిషన్ అభియాన్ ఏ విధంగా అమలవుతుంది అనే విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవిక నివేదికను ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన బృందాలలో 28వ బృందం శనివారం వనపర్తి జిల్లాను సందర్శించింది. ఈ బృందానికి నీతి ఆయోగ్ డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ నాయకత్వం వహించగా డిప్యూటీ డైరెక్టర్ సెంట్రల్ వాటర్ కమిషన్ అరుణ్ కుమార్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సైంటిస్ట్ పి. యాదయ్య సహాయకులుగా ఉన్నారు.కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ లో స్వాగతం పలికారు. అనంతరం సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తాగు నీరు విధానం, అవాంతరాలను అధిగమించేందుకు చేపట్టిన చర్యల పై ప్రొజెక్టర్ ద్వారా,నివేదిక రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సెక్రెటరీ అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2047 లో భారత దేశాన్ని అన్ని రంగాల్లో వికసిత దేశంగా చూసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో ఏ విధంగా అమలు అవుతున్నాయి, ప్రజల జీవన ప్రమాణాలు ఏ విధంగా అభివృద్ధి అవుతున్నాయి అనే విషయాలను తెలుసుకొని నివేదిక ఇచ్చేందుకు వనపర్తి జిల్లాలో శని, ఆదివారం రెండు రోజులు పర్యటించనున్నట్లు తెలిపారు.వనపర్తి జిల్లాలోని అచ్యుతాపూర్, ఖాసిం నగర్, కానాయపల్లి మంచినీటి శుద్ధి కేంద్రం,రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ 2 వ కెనాల్ ను సందర్శించి జిల్లా ప్రజలకు తాగు నీరు ఎలా ఇస్తున్నారు, నాణ్యత ప్రమాణాలు ఏవిధంగా ఉన్నాయి, సమస్యలు వస్తె ఏ విధంగా అధిగమిస్తున్నారు అనే విషయాలను తెలుసుకోడానికి రావడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఇంటింటికి శుద్ధమైన తాగు నీరు ఇవ్వడం జరుగుతుందని, ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో మూడుసార్లు శుభ్రం చేసేవిధంగా అక్కడే రిజిస్టరు పెట్టించడం జరిగిందన్నారు. అదేవిధంగా వ్యవసాయానికి అత్యధికంగా సాగు నీరు ఇస్తున్నట్లు తెలిపారు. వర్షాల వల్ల చెరువులు కుంటలు నింపుకోవడమే కాకుండా పై నుంచి వచ్చే నదీ ప్రవాహం వల్ల రిజర్వాయర్లు, చెరువులు నింపుకోవడం జరుగుతోందన్నారు. భూగర్భ జలాలు పెంచేందుకు వాటర్ కన్సర్వేషన్, వాటర్ షెడ్, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. వేసవి కాలంలో కొంత నీటి సమస్య ఏర్పడితే పరిష్కరించేందుకు బోరు బావులు సిద్ధంగా ఉంటాయని వివరించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, మిషన్ భగీరథ ఎస్. ఈ వెంకటరమణ, ఇరిగేషన్ ఎస్. ఐ శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ. ఈ మేఘా రెడ్డి, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు





## - జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాం)శనివారం కలెక్టర్ తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతికి సంబంధించి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య తో కలిసి హౌసింగ్ అధికారులతో సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి రెండవ దశలో పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు వేగంగా గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు రావడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఒక్కో మండలం వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారులకు గృహ నిర్మాణం కొరకు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక పొందడానికి అవగాహన కల్పించాలన్నారు. మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అందించే విషయంపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని మైనింగ్ శాఖ సూచించారు. సమావేశంలో హౌసింగ్ అధికారులు విఠోబా, ఏఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారుల(బీఎల్వో) పాత్ర ఎంతో కీలకం





## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాం)ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బిఎల్ఓలకు జులై 3వ తేదీ నుండి జులై 10వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో బిఎల్ఓ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బూత్ స్థాయి అధికారుల(బీఎల్)వో పాత్ర ఎంతో కీలకమని, బిఎల్ఓలందరూ ఫామ్ 6, 7, 8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్క బిఎల్ఓ తమ వద్ద ఎలకక్టరల్ రోల్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతి బిఎల్వో తమ పరిధిలోని కోట్లలో డూప్లికేట్ ఓట్లు ఏమైనా ఉంటే తొలగించాలని, అదేవిధంగా కొత్త ఓటర్లను ఫామ్ 6 ద్వారా ఎన్రోల్ చేయాలని సూచించారు. ఎవరైనా వ్యక్తులు చనిపోతే వారి ఓట్లను కూడా గుర్తించి తొలగించాలని సూచించారు.ఎవరైనా ఫామ్ 6 ద్వారా కొత్తగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకుంటే, వారికి గతంలో ఎక్కడైనా ఓటు ఉంటే ఫాం 6 అనుమతించవద్దని చెప్పారు. ఓటర్ అప్లికేషన్లను స్వతహాగా ఆన్లైన్ చేసే ప్రక్రియను బిఎల్వోలు నేర్చుకోవాలన్నారు. ఈ అంశాలకు సంబంధించి ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడే శిక్షణ కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ బిఎల్ఓ లకు వివరించారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, శిక్షణ అధికారులు, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఈవీఎంల గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉంది






## - జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాం)శనివారం ఆర్డివో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదాము ను నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను వరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో శనివారం నెలవారి తనిఖీ లు చేసినట్లు వివిధ రాజకీయ వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కెసిఆర్ ని కలసిన గులాబి నేతలు...

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాంమాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఏం.ఎల్.సి నవీన్ రెడ్డి,మాజీ ఎం.ఎల్.ఏలు రావుల.చంద్రశేఖర్ రెడ్డి,జైపాల్ యాదవ్,గువ్వల.బాలరాజు నేడు నందినగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా వారు కె.సి.ఆర్ ఆరోగ్య,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు భేటీ అయిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బృందంతో కె.సి.ఆర్ పార్టీ నిర్మాణం,రాష్ట వ్యాప్తంగా ప్రజల సమస్యలు,జిల్లాలో పార్టీ బలోపేతం గురించి చర్చించి పలు సూచనలు చేశారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధకులు తెలంగాణ అభివృద్ధి ప్రదాత



మాకు మార్గదర్శకులు కె.సి.ఆర్ అని వారి నాయకత్వం మాకు ప్రజలకు శ్రీరామరక్ష అని కొనియాడారు.

# నేడు ఏకలవ్యుడు జయంతి..

## - కుత్బుల్లాపూర్ అధ్యక్షులు శ్రీ అంగిడి మల్లేష్

హైదరాబాద్ జులై 05 నిజం చెపుతాంకుత్బుల్లాపూర్ మండల్ ఎరుకల ఏకలవ్య సంఘం కుటుంబ సభ్యులందరికీ నమస్కారం నేడు జూలై 6, 2025 ఆదివారం ఉదయం 9.00 గంటలకు మన



గురువు ఏకలవ్యుడు జయంతి సందర్భంగా సూరారం శివాలయం టెంపుల్ ఆఫీస్ వద్ద ఏకలవ్యుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరుగుతుంది కావున మన సంఘం తరపున ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కమిటీ యొక్క మనవి.

# విలేకరి...

సమస్త మానవాళి మనుగడ కోసం సమాజంతో పోరాడే యోధుడు

నీ ప్రాణాలను పన్నంగా పెట్టి ఉద్యోగం చేస్తున్న
వీరుడా ఓ విలేకరి ు అందుకో మా అభినందనలు..!

పెరుకపోయిన అంతుచిక్కని సామాజిక రుగ్మతలను
పెన్నుతో నయం చేసిన సామాజిక వైద్యుడా, ఓ విలేకరి ు
అందుకో మా అభినందనలు..!

దోపిడి,దౌర్జన్యాలను కలంతో అతంచేసి
ప్రజామన్ననలు పొందిన ధైర్యవంతుడా,
ఓ విలేకరి ు అందుకో మా అభినందనలు..!

మహిళలపై జరుగుతున్న ప్రతి సంఘటనను
కలంతో సమాజం ముందు ఉంచుతూ,
వీరనారీమణుల జీవిత చరిత్రను తెలియజేస్తూ
మహిళలో ధైర్యసాహసాలు నింపిన ఆత్మీయుడా,
ఓ విలేకరి ు అందుకో మా అభినందనలు..!

అహర్నిశలు సమాజం కోసం కష్టపడే మీరు,ఆయురారోగ్యాలతో
పదికాలాల పాటు సంతోషంగా
ఉండాలని, మంచి రోజులు రావాలని కోరుకుంటూ...
ు–



రచన: మంజుల పత్తిపాటి
మాజీ డైరెక్టర్,ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం
చరవాణి: 9347042218

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి...

**- ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి.**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాం)శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక న్యాయ సమరభరి సభతో కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శనివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో 119 ఎమ్మెల్యే స్థానాలు ఉన్నాయని అవి నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 153 కాబోతున్నాయని కాంగ్రెస్ పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తలకు రాబోయే కాలంలో మంచి రోజులు ఉంటాయని నామినేటెడ్ పదవుల బర్తీ వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే రాష్ట్ర అధినాయకత్వానికి సూచించడం జరిగిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులకు ఎంపిక చేయనుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాలో కేవలం 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం ద్వారా అన్నదాతల ఖాతాలో జమ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు ఈ గొప్ప విజయాన్ని రైతులకు ప్రజలకు కార్యకర్తలు వివరించాలని సూచించారు అలాగే ఇందిరమ్మ ఇండ్లు. ఉచిత విద్యుత్తు. ఆర్టీసీ బస్సు ప్రయాణం. ఆరోగ్య శ్రీ పెంపు. నూతన రేషన్ కార్డుల మంజూరు. పాత రేషన్ కార్డులలో సభ్యుల చేరికలు. వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు.. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలు పేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సీఎం సహాయ నిధి వల్ల పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు రూ : 500 బోనస్ వల్ల ఎంతో మేలు జరుగుతుందన్నారు. వరి ధాన్యం సేకరించిన వెంటనే రైతుల ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు



చేశారు. కార్యకర్తలతో కలిసి సామాజిక న్యాయ సభకు వెళ్లడం ఎంతో సంతోషాన్నిచ్చిందని కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందుండి పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇంటి పెద్ద కొడుకుగా.. అన్నగా.. తమ్ముడిగా.. పనిచేసే పెడతానని ఆయన అన్నారు..

# పీర్ల పండగ- మతసామరస్యానికి ప్రతీక...

**- డి.రాములు రేమద్దుల**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 05 (నిజం చెపుతాం) ఆధునిక భారతదేశంలో కులాని కోప్పండగా మతాన్ని కోప్పండగా ఉంటది. అందువల్ల ఎవరి పండగ వాళ్లే చేసుకుంటారు. కానీ అన్ని కులాలు అన్ని మతాలవారు కలిసి చేసుకునే పండగలు కొన్ని మాత్రమే ఉంటాయి. అందులో పీర్ల పండుగ ఒకటి. సవార్లు కొత్త దట్టిలు కట్టి పీర్లను ముద్దుగా సింగారిస్తారు. సవార్ల ను లేపేది ముస్లిం సోదరులైతే వాటిని ఎత్తుకొని ఊరేగుతూ తిరిగేది హిందూ సోదరులు. హిందూ– ముస్లిం భాయ్ భాయ్ అంటూ గొప్ప సందేశం ఇచ్చే పండగ పీర్ల పండుగ. "ఓ ఓ జాంబియా...ఒల్లంపల్లి జాంబియా... నాతో మాట్లాడు నాంపల్లి జాంబియా" అనే పాటలు చాలా ప్రత్యేకమైనవి. అందులో భాగంగా బతకమ్మ, దసరా, దీపావళి, సంక్రాంతి, మొహరం వంటి పండగలకు తెలంగాణ ప్రజానీకం బ్రహ్మరథం పడుతున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే హిందూ ముస్లింల ఐక్యత మరియు మతసామరస్యానికి మొహరం పండుగ ప్రత్యేక గా ఉంటుందని చెప్పవచ్చు. ఇస్లాం పంచాంగం ప్రకారం మొదటి నెలలో చంద్రుడు కనిపించిన 5వ రోజు అనగా నెలవంక నుండి మొదలవుతుంది. కాబట్టి దీన్నే మనం పీర్ల పండగ అంటాము. ఇస్లామీయ సంవత్సరాది తెలుగు నెల చైత్రమాసం మొహరం పండుగను ముస్లిం లోని షియా తెగ వాళ్ళు జరుపుకుంటారు. 14 శతాబ్దాల క్రితమే ప్రజాస్వామ్యం మానవ హక్కుల కోసం జరిగిన చారిత్రాత్మక పోరాటమే మొహరం. ఈ పండగ జరిగే పది రోజులు విషాద దినాలే తప్ప పండగ దినాలు కావు. ఇమామ్ హసన్,ఇమామ్ హుస్సేన్ దైవ ప్రవక్త మహమ్మద్ మనుమలు. హజ్రత్ అలీ తర్వాత ప్రజలు ఇమామ్ హసన్ను ప్రతినిధులుగా ఎన్నుకుంటారు. సిరియా ప్రాంతంలో గవర్నర్ మావియా లో అధికార దాహం పెరిగింది. కత్తితో రాజ్యాన్ని హస్త గతము చేసుకోవాలని కుట్రపన్నాడు యుద్ధం ప్రకటించి ఇమామ్ హుస్సేన్ గద్దె దించాలని కుట్ర పన్నాడు. అయితే యుద్ధంలో పాల్గొంటే అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోతారని తన పదవిని ప్రజల కోసం ప్రజల క్షేమం కోసం త్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు. అయితే కొద్ది నెలల వ్యవధిలోనే హసన్ విష ప్రయోగానికి గురి కావడం జరుగుతుంది. ఇస్లామీయ ధర్మశాస్త్రాన్ని అనుసరించి సంప్రదింపుల సమస్య పరిష్కారానికి మార్గం కాబట్టి యాజీదుకు విషయము తెలిసి పాషాణ హృదయంలోని అడ్డుకొని లొంగిపోవాలని కుట్ర పన్నాడు. ఇమాముషను తన పరివారం 72 మంది మొత్తం యుద్ధం లో పోరాడి పశువులు అభాసులు అయితే పదవరోజు హుస్సేన్ ఒక్కరే మిగులారు. శుక్రవారం మధ్యాహ్నం నమాజు కోసం శత్రువులను అడిగి కొన్ని నిమిషాలు అనుమతి తీసుకున్నాడు. ప్రార్థనలో ఉండగా శత్రువులు ఇమామ్ హుస్సేన్ ను వెన్నుపోటు పొడిచి హత్య చేశారు. కాబట్టి మొహరం 10 రోజులు విషాద దినాలే కావడం గమనర్హం. జాతి సమైక్యతకు ఆనాడే ఎంతటి ప్రాముఖ్యతను ఇచ్చారో మనం అర్థం చేసుకోవచ్చు. ముస్లింలు ముఖ్యంగా దూదేకుల వారు, ఆటలమ్మ,మారెమ్మ మొదలైన హిందూ దేవతలను కొలవటము తమ పిల్లలకు తిమ్మప్ప, ఎర్రప్ప, ఎల్లమ్మ,నరసింహులు పేర్లు పెట్టుకొని తమ భక్తిని చాటుకుంటారు. అలాగే హిందువులలో కుల్లాయమ్మ, దస్తగిరి, నిరంజన్,నబి బీరప్ప, సైదులు,హుస్సేను,దాసు మొదలైన ముస్లిం పేరు పెట్టుకుంటారు. ఉరుసులలో పాల్గొనడం, దర్గాలకు, మసీదులకు వెళ్ళటం వీళ్లను కొలవటం సర్వసాధారణంగా



జరిగే విషయాలే. ప్రతి సంవత్సరము త్యాగానికి గుర్తుగా ఈ శోక దినాలైనా పది రోజుల పండగ కోరిన కోరికలు తీర్చే తమ ఇష్ట దైవంగా భక్తులు పీర్ల ని నమ్ముతూ కొలుస్తూ ఉన్నారు. హుస్సేన్,హస్సేన్ల బలిదానము ప్రజలకు భక్తికి,నిజాయితీకి,ధైర్యానికి, ధార్మికతకు చిహ్నంగా చెప్పవచ్చు. హిందూ ముస్లింలు కలిసి పండుగ జరుపుకోవడం ఆనందదాయకము అంతేకాదు చిన్న, పెద్ద,ముసలి, ముతకని తేడా లేకుండా అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకో వడం గమనార్హం.

# బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ జన్మదిన వేడుకలు



వేములవాడ,జులై 05(నిజం చెపుతాం)వేములవాడ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ 65వ జన్మదినం సందర్భంగా ఉదయం రాజన్నకు 65 కొల్లగాలతో రాజన్నకు మొక్కు చెల్లించి 65 కిలోల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిజెపి కార్యకర్తలు నాయకులు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద 300మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది 20 మందితో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# దహన సంస్కారాలకు 21వేల ఆర్థిక సాయం అందజేత



**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

వేములవాడ,జులై 05,(నిజం చెపుతాం)బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన రాజూరి లలితవ్వ భర్తలక్ష్మీపతి, 79 సం.రాలు. నిన్న రాత్రి స్వర్గస్తులయ్యారు. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని నిరుపేద కుటుంబం. శనివారం రోజున దహనసంస్కారాలు చేయనున్నారని వీరి సన్నిహితులు తెలియ జేస్తూ, మీకు తోచిన సాయం అందించండి అని కోరడంతో ట్రస్టు మరియు ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగా దాతలు స్పందించి విరళాల రూపంలో అందించడంతో రత్నంపేట వెళ్లి లలితవ్వ మనుమడు రాజూరి రాజశేఖరుకు 21వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందించడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేస్తారు. ట్రస్టు సభ్యులు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ పోస్టు పెట్టిన 12గంటల్లోపే వారికి వచ్చినకష్టం తమ కష్టంగా భావించి మానవత్వంతో స్పందించి దహన సంస్కారాలకు సహకారం అందించిన దాతలకు పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తాళ్లపల్లి ప్రశాంత్, గొండ ప్రసాద్,రత్నంపేట గ్రామస్థులు రాజేశం, రాజేంద్రప్రసాద్ కిరణ్, రాంబాబు, లింగారావు, విజేందర్ప్రసాద్, వెంకటేష్ పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ గర్దాస్ ప్రసాద్ మృతి మీడియా రంగానికి తీరని లోటు

**- పొలాస నరేందర్ అధ్యక్షులు,బీసీ సాధికారిత సంఘం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

వేములవాడ,జులై 05,(నిజం చెబుతాం) సిరిసిల్లా,వేములవాడ ప్రాంతాల్లో జర్నలిస్టుగా గర్ధాస్ ప్రసాద్ పని చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించారని,రాజన్న సిరిసిల్లా జిల్లాలోని అధికారులతో,ప్రజలతో,వివిధ రాజకీయ పార్టీల నేతలతో,మీడియా మిత్రులతో మంచి సంబంధాలు కలిగి ఉన్నాడని బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు. దురదృష్టవశాత్తు ప్రసాద్ గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధను కలిగించిందని,నాకు మంచి మిత్రుడని ,ప్రసాద్ ను కోల్పోవడం దూరదృష్టకరమని,ప్రజా సమస్యలను మీడియా ద్వార పరిష్కరిస్తూ,వివాదాలకు తావులేకుండా



మెదలుకొనేవాడని,ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని నరేందర్ తెలిపారు.

# టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ హఠాన్మరణం బాధాకరం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ,జులై 05,(నిజం చెబుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టివి9 రిపోర్టర్ ప్రసాద్ ఆకస్మిక మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రసాద్ మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని, చిన్న వయస్సులో మరణించడం బాధాకరమన్నారు. వారు మీడియా రంగంలో పనిచేస్తూ జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ప్రజా సమస్యలను మీడియాతో పరిష్కరిస్తూ తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ సమయంలో వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# ఎంపీ నిధులతో కాకినాడలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్

**- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు.**

కాకినాడ, జూలై 5 (నిజం ప్రతినిధి): కాకినాడలో స్కిల్ డెవలప్మెంట్ సెంటరు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు కాకినాడ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ ఐటిఐ ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోసన్ సగిలి తో కలిసి ఎంపీ సానా సతీష్ బాబు పరిశించారు. స్థలం సంబంధించి వివరాలు ఇంజనీర్లు మాస్టర్ ప్లాన్ ద్వారా ఎంపీ సానా సతీష్ బాబు, జిల్లా కలెక్టర్ షణ్మోసన్ సగిలి కు వివరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు మాట్లాడుతూ తన ఎంపీ నిధుల నుండి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యువతలో నైపుణ్య శిక్షణలో పెంపొందించేందుకు అవకాశం కలిగే విధంగా దీన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాట్లు సంబంధించి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు తరపున నిడదవోలు వీరేంద్ర పర్యవేక్షిస్తున్నారు. 38కోట్లుతో క్యాన్సర్ సెంటర్కాకినాడలో 38 కోట్లతో క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోసన్ సగిలి , రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు పేర్కొన్నారు. ఐటిఐ ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని క్యాన్సర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓఎన్ జి సి 32కోట్లు సి ఎస్ ఆర్ ఫండ్స్ తోను, మిగిలిన 6 కోట్ల కేంద్రప్రభుత్వ నిధులతో పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లు పేరాబత్తుల రాజశేఖర్ , కర్రీ పద్మశ్రీ, నాయకులుతోట నవీన్ , జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఐటిఐ ప్రిన్సిపాల్ వర్మ,ఆఫీస్ ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి, పి ఎ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు .



# ఈనెల 11, 12, 13 తేదీల్లో రాష్ట్రస్థాయి గైనకాలజిస్ట సదస్సు...




కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూలై 5:- ఈనెల 11, 12, 13వ తేదీల్లో కాకినాడ నగరంలోని గోదావరి కళాక్షేత్రంలో కాకినాడ నగర గైనకాలజిస్ట సదస్సును కాకినాడ నగర గైనకాలజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గైనకాలజీ సదస్సు ( ఏపీ సి ఓ జి 2015) నిర్వహిస్తున్నారు. ఈ సదస్సుకు సంబంధించి వివరాలను అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ వై అనురాగమయి, కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ గీతశ్రీలు శనివారం రాంకోసా హాలులో విలేకరులకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సదస్సుకు దేశ నలుమూలల నుండి ప్రఖ్యాత గైనకాలజిస్టులు 25 మంది, రాష్ట్రస్థాయిలో నుండి 1000 మందికి పైగా గైనిక్ డాక్టర్లు హాజరవుతారన్నారు. ఈ సదస్సులో భాగంగా 11వ తేదీన లాప్రోస్కోపి, హిస్టిరోస్కోపి, మూత్రాశయ సర్జరీలు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు చెప్పారు. 12, 13 తేదీల్లో రంగరాయ వైద్య కళాశాల ప్రాంగణంలోని సైంటిఫిక్ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ లావణ్య కుమారి, వర్క్ షాప్ ఇన్చార్జి డాక్టర్ కొండమూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఆధునిక వైద్య విధానాలు బి ఉపయోగాలు%ఒ% పర్యావసనాలు అనే అంశంపై ఈ సదస్సు నిర్వహిస్తామన్నారు. తద్వారా ప్రజలకు నూతన వైద్య విధానాల అందుబాటులోకి ఉంచాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు లావణ్య కుమారి, సత్యనారాయణలు తెలిపారు. ఈ సమావేశంలో గైనిక్ వైద్యులు బి శ్రీధర్, జి రవికుమార్, లక్ష్మీ కిరణ్, ఏఎల్ సత్యవతి, కరుణ, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారుస్సు...

# దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది

## - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

బాపట్ల( నిజం చెపుతాం )కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం 33వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని వార్డు నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు మాట్లాడుతూ:- రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని అన్నారు. గత సంవత్సర కాలంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అవి ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అని అన్నారు. నిరుపేదల ఆకలి తీర్చడానికి బాపట్ల పట్టణంలో అన్నాక్యాంటీన్ ఏర్పాటుచేయడం జరిగింది. సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు బాపట్ల నియోజకవర్గంలో 254 మంది అర్హులైన లబ్ధిదారులకు రూ.2కోట్ల 45 లక్షల 54వేల 150లు వైద్య ఖర్చులనిమిత్తం అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజలకు అందించాల్సినటువంటి వైద్యంలో నిర్లక్ష్యం వహించగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత బాపట్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన నిపుణులైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న 100 పడకల ఆస్పత్రి నుంచి 300 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందిని అన్నారు. బాపట్ల మున్సిపాలిటీలో రూ. 45లక్షలతో సెంట్రల్ డివైడర్ సుందరీకరణ పనులు చేపట్టామన్నారు.బాపట్ల మున్సిపల్ పరిధిలో రూ.25లక్షలతో 5 పార్కులు సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అన్నారు.బాపట్ల మున్సిపాలిటీలో రూ.80లక్షలతో రోడ్లు, డ్రెయిన్లు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూలు నందు రూ. 1కోటి 40లక్షలతో నూతన భవన నిర్మాణ పనులు పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తోంది. రెండు మూడు నెలలలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో సూపర్ సిక్స్ పథకాలు అన్ని ప్రజలకు అందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్క్






యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాశ్ నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మహిళా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, సీనియర్ నాయకులు ఆంధ్రయ, ప్రసాదు, శ్యాము, వార్డు ప్రెసిడెంట్ ఐనంపూడి షాలెం రాజు మరియు క్లస్టర్,యూనిట్,బూత్ ఇన్ ఛార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గవర్నర్ చేతుల మీదుగా రామచంద్రపురం విద్యార్థినికి గోల్డ్ మెడల్




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)జూలై 7..వల్లు శ్రీనివాస్ జిల్లా బ్యూరో'.. నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రాపురం పట్టణం చెప్పిడివారి సావరంకి చెందిన పెద్దిరెడ్డి ధనశ్రీ విజయవాడ జె. ఎన్.టి.యు అనుబంధ లయోలా కాలేజీలో బి.టెక్ నందు ఉత్తమ ప్రతిభతో గోల్డ్ మెడల్ కి అర్హత సాధించింది. ధన శ్రీ తండ్రి సూరిబాబు తాపీ మేస్త్రి కాక తల్లి వరలక్ష్మి గృహిణి. శుక్రవారం కాకినాడ జె.ఎన్.టి యు. ప్రాంగణంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ధనశ్రీ గోల్డ్ మెడల్,పట్టా అందుకుంది. ఈ సందర్భంగా ధనశ్రీ ని రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు.

# ప్రజల జీవనోపాధి పెంచే పరికరాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు

బాపట్ల (నిజం చెపుతాం ) ప్రభుత్వం అందించే వివిధ పథకాల ప్రయోజనాలను లబ్ధిదారులు అందిపుచ్చుకొని వారి స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వివిధ పథకాల ద్వారా లబ్ధిదారులకు యంత్రాలు, చెక్కులు పంపిణీ చేశారు.ప్రజల జీవనోపాదులు మెరుగుపరచుకోవడానికి మెప్మా శాఖ ద్వారా చీరాల మండలంలో 2, బాపట్ల మండలంలో 2 లబ్ధిదారులకు ఎలక్ట్రికల్ ఆటోలను ముద్రా రుణం కింద జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఒక్కొక్క యూనిట్ ఖరీదు 3 లక్షల 63 వేలు, ఈ వాహనాలను రాపిడో సంస్థతో అనుసంధానించడం ద్వారా లబ్ధిదారులకు 56 వేలు ప్రోత్సాహకం అందజేయబడుతుందని వారు తెలిపారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 646 మంది సభ్యులకు బ్యాంకు లింకేజీ పథకం ద్వారా, 3686 మందికి శ్రీనిధి పథకం ద్వారా, 384 మందికి లక్ పతి దిది ద్వారా, 14 మంది సభ్యులకు ఉన్నతి పథకం ద్వారా 53 కోట్ల 42 లక్షల రూపాయల చెక్కును మరియు మెప్మా శాఖ ద్వారా 340 మంది స్వయం సహాయక గ్రూపు సభ్యులకు వివిధ బ్యాంకుల ద్వారా సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా రుణం క్రింద 5 కోట్ల 20 లక్షల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు లబ్ధిదారులకు అందజేశారు.జిల్లా కలెక్టర్ వద్ద గల డి ఎం ఎఫ్ నిధుల నుండి సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలకు, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు, గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్ కు మొత్తం 68 యూనిట్లకు 8 సీసీ కెమెరాలు చొప్పున మొత్తం 544 కెమిరాలను ఒక కోటి 47 లక్షల రూపాయలు వెచ్చించి వారికి అందజేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహంలో ని 1227 మంది విద్యార్థులకు ఒక కోటి 18 లక్షలు, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలోని 925 మంది విద్యార్థులకు 57 లక్షల 22 వేల రూపాయలు వెచ్చించి స్టడీ చైర్లు, పూరి మేకర్లు, బాండ్లీలు, ఆర్వో ప్లాంట్లు, వేడినీళ్ల గీజర్లు, టీవీలు, ఎయిర్ కూలర్ల ను జిల్లా కలెక్టర్ మరియు బాపట్ల శాసనసభ్యులు వసతి గ్రహాలకు అందజేశారు. జిల్లాలోని 2200 మంది క్లాత్ మిత్ర, శానిటేషన్ కార్మికులకు డిఎంఎఫ్ నిధుల నుండి 47 లక్షలు వెచ్చించి 5 రకాల భద్రతా పరికరాలను ( బూట్లు, గ్లౌజులు, హెల్మెట్లు, మాస్కులు, ఏప్రాన్ ) జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు అందజేశారు.రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 3 గ్రూపులకు వ్యవసాయ డ్రోన్లు, ముగ్గురికి పవర్స్ ప్రేయర్లు, ఒకరికి బ్యాటరీస్ ప్రేయర్ ను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మరియు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ లబ్ధిదారులకు అందజేశారు. వ్యవసాయ డ్రోన్ల వినియోగంలో ఒక్కొక్క గ్రూపులో 5 గురు సభ్యులు ఉంటారని, ఒక యూనిట్ ఖరీదు 9 లక్షల 80 వేల రూపాయలు, అందులో గ్రూపుకు 80 శాతం సబ్సిడీ కింద 7 లక్షల 84 వేల రూపాయలు వస్తుందని, రుణం ఒక లక్ష 96 వేల రూపాయలని, అదేవిధంగా పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్పేయర్లలో లబ్ధిదారులకు 80 శాతం సబ్సిడీ వస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు.ఈ కార్యక్రమంలో 5 గురు సభ్యులకు సిసిఆర్సి కార్డులు అందజేశారు.అలింకో, కాన్పూర్ వారి ద్వారా విభిన్న ప్రతిభావంతులలో ఇద్దరికీ మోటారు సైకిళ్ళు, ఒకరికి ట్రై సైకిల్, 4 గురికి వీల్ చైర్లు, ఇద్దరికీ వినికిడి యంత్రాలను( కుడి, ఎడమ ) జిల్లా కలెక్టర్



మరియు బాపట్ల శాసనసభ్యులు అందజేశారు. మెప్మా శాఖ ద్వారా ప్రతి మండలంలో, ప్రతి వార్డులో సి ఎస్ సి కేంద్రాల ద్వారా డిజిటల్ సర్వీసుల నిర్వహణకు డిజిటల్ లక్ష్మి కార్యక్రమం ద్వారా మెప్మా శాఖ సిబ్బంది 56 మందికి బయోమెట్రిక్ యంత్రాలను, 30 మందికి ట్యాబ్ లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ఆటో నడపగా, బాపట్ల జిల్లా కలెక్టర్ ఆటోలో కూర్చుని ఆటో ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, ఎస్ సి సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, బి సి సంక్షేమ శాఖ అధికారి శివలీల, వ్యవసాయ శాఖ జెడి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ ఎం జ్యోత్స్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ క్లౌడ్ 2.0పై సర్టిఫైడ్ డిజిటల్ క్యాంపస్‌గా కైట్ కు గుర్తింపు...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో'( రామరాజు) జూలై 05:- గూగుల్ క్లౌడ్ 2.0పై సర్టిఫైడ్ డిజిటల్ క్యాంపస్ గా అధికారిక గుర్తింపు పొందిందని ఇది గూగుల్ క్లౌడ్ ఆధారిత తదుపరి తరం లెర్నింగ్ వాతావరణాలను స్వీకరిస్తున్న ప్రముఖ విద్యా సంస్థలలో కైట్ కు ప్రత్యేక స్థానం కల్పిస్తుందనీ బెంగుళూరు గూగుల్ సంస్థ కార్యాలయం లో కైట్ సిబ్బంది ఈ ఒప్పందం కుదుర్చుకున్నారనీ ఈ గుర్తింపుతో, విద్యార్థులకు క్లౌడ్ ప్లాట్‌ఫామ్స్, ఏఐ/ ఎంఎల్ మాడ్యూల్స్, గూగుల్ వర్చువల్ ల్యాబ్స్ వంటి ఆధునిక టెక్నాలజీలపై ప్రాక్టికల్ అవగాహన లభించనుంది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు పొందే అవకాశం కూడా లభించిందని విద్యార్థులు గ్లోబల్ టెక్ రంగంలో పోటీకి సిద్ధంగా మారతారనీ అధ్యాపకులు కూడా ఈ టూల్స్ రిసోర్సెస్‌ను సమర్థవంతంగా ఉపయోగించేందుకు ప్రత్యేక శిక్షణ పొందుతారనీ తద్వారా విద్యార్థులకు మెరుగైన ఫలితాలు నాణ్యమైన విద్యను అందించగలుగుతారనీ ఈ గొప్ప సాధన గూగుల్ టీమ్‌లోని రాహుల్ గూగుల్ సంస్థ కిరణ్ , ప్రియాంక. మల్లేశ్ కైట్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ విశ్వం దూరదృష్టి వల్లే సాధ్యమైందనీ కైట్ విద్యాసంస్థల డైరెక్టర్ ఐశ్వర్య , ప్రిన్సిపల్స్ రేవతి. రామకృష్ణ అన్నారు.

# జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యం పేరెంట్ - టీచర్ సమిష్టిగా మెగా పిటియం-2.0 నిర్వహించాలి

కాకినాడ, జూలై 5 (నిజం ప్రతినిధి):జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్, ఎయిడెడ్ యాజమాన్యాలలోని పాఠశాలలు, జూనియర్ కళాశాల లన్నిటిలో ఈ నెల 10వ తేదీన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాలను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన జారీ చేస్తూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పరస్పర సమన్వయంతో విద్య, ప్రవర్తన, సామాజిక అవగాహన పరంగా విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ఉత్తమ మానవ వనరులను దేశానికి అందించే లక్ష్యంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 1260 ప్రభుత్వ , 596 ప్రయివేట్ , 20 ఎయిడెడ్ పాఠశాలలు వెరసి మొత్తం 1876 పాఠశాలలన్నిటిలో చదువుతున్న 2,78,932 మంది విద్యార్థులు, అలాగే 141 ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాల్లోని 45,344 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో ఈ మెగా పిటియం-2.0 కార్యక్రమాలను ప్రభుత్వ నిర్దేశాల కనుగుణంగా ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నామని ఆయన తెలియజేసారు. కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, ప్రణాళికలను అన్ని పాఠశాలు, కళాశాలల్లో నాలుగు రోజులు ముందుగానే సమాయత్తం చేయాలని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్-టీచర్ అసోసియేషన్లకు ఆయన సూచించారు. కార్యక్రమాల నిర్వహణకు అంశాల వారిగా ఆహ్వానం, బడ్జెట్, కోనుగోళ్ళు, పాఠశాల పరిశుభ్రత, సుందరీకరణ, పర్యావణ భద్రత, రెసెప్షన్, సిట్టింగ్ ఏర్పాట్లు, ప్రగతి నివేదిక తయారీ, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు, ఆహారం, త్రాగునీరు, క్రమశిక్షణ, పార్కింగ్, వైద్య సహాయం, గ్రీన్ పాస్ పోర్టు, డాక్యుమెంటేషన్, ఫోటో,వీడియో కవరేజీ, తల్లికి వందనం, మీడియా కవరేజీ ల కొరకు కమిటీలను ఏర్పాటు చేసి ఆయా విధులను అప్పగించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఈ కార్యక్రమంలో తప్పక పాల్గోనేలా ఆహ్వానించి, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందించాలని, విద్యార్థి బహుముఖ వికాసం కొరకు వారి సహకారంపై ముఖాముఖి చర్చించాలన్నారు. అలాగే విద్యార్థుల హెల్త్ కార్డులను తల్లిదండ్రులకు చూపి, వారి పోషణ, ఆరోగ్య రక్షణ గురించి వారితో చర్చించాలన్నారు. మాదక ద్రవ్యాల వల్ల దుష్ప్రభావలు వివరించి, వాటి నుండి విద్యార్థులను దూరంగా ఉంచడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్రను తెలియజేయాలన్నారు. విద్య ప్రోత్సాహానికి, పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. గ్రీన్ పాస్ పోర్టు %-% అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమం క్రింద ఆశక్తి కలిగిన విద్యార్థి ఇంటి దగ్గర గాని, పాఠశాలలో గాని, పబ్లిక్ స్థలంలో ఒక మొక్క నాటేందుకు అవసరమైన మొక్కలను మండల స్టాక్ పాయింట్ల నుండి ముందే సేకరించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అమ్మపేరుతో మొక్క నాటి



పోర్టల్ లో ఫోటోలు అప్ లోడ్ చేసిన విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్ట్ జారీచేయాలని తెలిపారు. తల్లికి వందనం అంశం ద్వారా అమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించి, వారి తల్లులకు పువ్వులతో పాదాభివందన కార్యక్రమం నిర్వహించాలన్నారు. మెగా పిటియం 2.0 కార్యక్రమాలకు హాజరైయ్యే తల్లుల కొరకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ వంటి క్రీడలు, తండ్రులకు టగ్-ఆఫ్-వార్ పోటీలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలు, కళాశాలల్లో నిర్వహించిన మెగా పిటియం కార్యక్రమాలను ఫోటో, వీడియో డాక్యుమెంటేషన్ చేయాలని, కార్యక్రమం జరిగేపుడు హాజరైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి, పిటిఏ సభ్యులు, అతిథుల చిత్రీకరణ 30 నుండి 40 సెకండ్ల లైవ్ వీడియోలను లీప్ యాప్ పిటియం మాడ్యూల్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. మెగా పిటియం 2.0 కార్యక్రమాల నిర్వహణకు నిర్దేశించిన సవివరమైన మార్గదర్శకాలను ఎల్ ఈ ఏ పి యాప్ లోని పిటిఎం మాడ్యూల్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చునన్నారు. విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు, పాఠశాల యాజమాన్య కమిటీలు, పేరెంట్- టీచర్ అసోసియేషన్లు అందరూ సమిష్టిగా మెగా పిటియం-2.0 కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తమ ప్రకటనలో కోరారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పల్లం సరోజిని జీవన్

బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం కొండు బోట్ల పాలెం 121వ బూత్ లో బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం లో ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ హామీల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేస్తూ అభివృద్ధి సంక్షేమం గురించి వివరిస్తూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయల పెన్షన్, తల్లికి వందనం కుటుంబాలు ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ లబ్ది చేకూరేలా చేసింది కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ,రోడ్ల నిర్మాణం,గుంతల రోడ్లు పూర్తి చేయడం, అన్నా క్యాంటీన్లు ప్రారంభించుట, ఇలా అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని తీసుకువెళ్తుంది కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్, బూత్ ఇన్చార్జ్ మార్పు ప్రతాప్, గ్రామ్ పార్టీ అధ్యక్షుడు ఎం కొండలు,గజ్జి వెంకటేష్,జయ తదితరు లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది



## పీఎం కిసాన్ ఆధార్ రిజిస్ట్రేషన్ రైతులకు తప్పనిసరి '

జడ్చర్ల జులై5, (నిజం చెపుతాం) రైతులకు తెలియ చేయడం ఏమనగా రైతులు ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ (కిసాన్ కార్డు )... చేసుకోలేదు పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు కిసాన్ కార్డు కోసం మీ ఆధార్ కార్డుకు లింక్ ఉన్న ఫోన్ ను తీసుకొని జడ్చర్ల క్లస్టర్ ఏఈఓ ని సంప్రదించండి.... చివరి తేది



10/7/2025.....ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోకా పోతే , పీఎం కిసాన్, పంటల బీమా మరియు ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలు వర్తించవు... కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగిచుకోగలరు. జడ్చర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్ తెలిపారు

## గోర్ బంజారా సిత్లా పండుగను అందరు ఒకే రోజు ఘనంగా జరుపుకోవాలి

నర్సంపేట మండలం జులై 05(నిజం చెపుతాం న్యూస్ ):ప్రతి సంవత్సరం పెద్ద పూసల మొదటి మంగళ వారం రోజున గోర్ బంజారా ప్రజల మొదటి పవిత్రమైన ప్రకృతిని, జంతు జీవ రాశు లను, పంటలు సమృద్ధిగా పండాలని జరిపే పండుగను గోర్ బంజారా ప్రజలు వారి వారి తండాలలో సీత్లా పండుగను ఘనంగా జరుపుకోవాలని గోర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ధారవత్ కిషన్ నాయక్లి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోర్ గావణ్య కారోభారి బోడ కిషన్ నాయక్ మాట్లాడుతూ గోర్ బంజారా ప్రజలు ప్రకృతిని ఆరాధించి పాడి పంటలు, జంతు జీవ రాసులూ, తండా ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే ప్రతి గోర్ మాటి బిడ్డా సీత్ల పండుగను జరుపుకొని, గోర్ బంజారా సంస్కృతిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోర్ సిక్వాడీ గోర్ సేన మీడియా వింగ్ భూక్యా వెంకన్న రాథోడ్, రాజు నాయక్, రాజశేఖర్,రామ కృష్ణ, లక్ష్మీ , రజిత తదితరులు పాల్గొన్నారు.





## కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్



రామగుండం జులై 5, (నిజం న్యూస్)

ఎనాలుగు లేబర్ కోడ్ ల వల్ల వేతన కమిటీ లు,కార్మిక సంఘాలు ఉండవు

ఎజూలై 9 న దేశవ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయండి..

జిడికె వన్ ఇంక్లైన్ గేట్ మీటింగ్ లో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు.

కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ,జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఏఐటియుసి మడ్డి ఎల్లా గౌడ్,ఐఎన్టీయుసి సదానందం,సిఐటియు మెండె శ్రీనివాస్, టిబిజికెఎస్ వడ్డెపెల్లి శంకర్,ఐఎఫ్టీయు కట్ట విశ్వనాథంలు కోరారు. శనివారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని,జిడికె వన్ ఇంక్లైన్ లో జరిగిన ద్వారా,సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9 న జేఏసీ ఆధ్వర్యంలో,జరుప తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని,కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని,44 కార్మిక చట్టాలను యధావిధిగా ఉంచాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇట్టి చట్టాలను రద్దు చేస్తూ..4 కోడులుగా విభజించి కార్మిక చట్టాలు లేకుండా,కార్మిక సంఘాలు లేకుండా,వేతన కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బ్రిటిష్ కాలం నాటి చట్టాలను రద్దు చేసుకొని,అనేక పోరాటాల ద్వారా,44 చట్టాలను సాధించుకోవడం జరిగిందని,వీటిని కాపాడుకోవడం కోసం ఈనెల 9 న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో, సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు,ఓపెన్ కాస్ట్ ఓబి కార్మికులు యావత్తు సింగరేణి కార్మిక వర్గం ఈ సమ్మెను జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ సమ్మె సందర్భంగా యాజమాన్యం కు ఇచ్చిన సమ్మె నోటీసు లో నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కొత్త గనులు కేటాయించాలని, సింగరేణి లో ప్రైవేటు కు ఇచ్చిన బొగ్గు బ్లాక్ లను కంపెనీకి ఇవ్వాలని,మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని,కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం 26 వేలు చెల్లించాలని,స్వంత ఇంటి పథకం అమలు చేయాలని,తదితర డిమాండ్ లపై సమ్మె నోటీసును అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు కవ్వంపల్లి స్వామి,ఆరెల్లి పోషం, టిబిజికేఎస్ నాయకులు మాదాసు రాంమూర్తి, ఏఐటియుసి నాయకులు సంకె అశోక్,మానాల శ్రీనివాస్,సిర్ర మల్లికార్జున్ తో పాటు,జేఏసీ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డఫ్ఫోడిల్స్ హై స్కూల్ లో ఘనంగా ఆశాడ మాస గోరింటాకు వేడుకలు నిర్వహించిన ప్రిన్సిపల్ జుబేధ ఖాన్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 5(నిజం న్యూస్)డఫ్ఫోడిల్స్ హై స్కూల్లో ఆశాడ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, చేతులకు గోరింటాకు పెట్టించుకుని హర్షాతిరేకంగా ఉత్సవాన్ని ఆస్వాదించారు.పిల్లలకు భారతీయ ఆచార సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ జుబేద ఖాన్ తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు కలిసి ఉత్సవాన్ని మరింత అందంగా మలిచారు.ఈ సందర్భంగానే గోరింటాకు యొక్క ఆరోగ్య ప్రయోజనాల గురించి ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. గోరింటాకు వాడకం చర్మానికి తేమను ఇచ్చి మృదుత్వాన్ని కలిగిస్తుందని, శీతలతను అందించి ఒత్తిడిని తగ్గించే శక్తి కలిగిందని తెలిపారు. అలాగే పండుగలు, పర్వదినాల్లో గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని ఆమె అన్నారు.



## వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




ములుగు జిల్లా ప్రతినిధి జూలై 5,(నిజం చెపుతాం)రానున్న రోజులలో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలకుఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని, జిల్లా ప్రజలు, జిల్లా అధికారిక వాట్స్ అప్ చానల్ ను సబ్స్క్రైబ్ చేసుకొని సూచనలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్. 18004257109 ల్యాండ్లైన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడ్డ బాలుడిని పరామర్శించిన వాంకుడోత్ కొమ్మలు నాయక్

గూడూరు ప్రతినిధి జులై 05 నిజం చెబుతాం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని దేవాలయం వీధి నివాసి దాసరి మాధవి కుమారుడు వీధి కుక్కల దాడిలో గాయపడగా ఆ బాలుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న చిన్నపిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ . గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి.టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాస మల్లయ్య యాకయ్య. మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి రసూల్. టౌన్ కార్యదర్శి సూర శ్రీను. మండల కాంగ్రెస్ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి. రాస మల్ల రాములు. ఎడ్ల అశోక్ రెడ్డి. నాగలి వీరస్వామి. దోమ ఉపేందర్. మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దామోదర్ లొంగుబాటు అవాస్తవం: మావో లేఖ

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 5,(నిజం చెపుతాం) మావోయిస్టు రాష్ట్ర కమిటీ కార్య దర్శి దామోదర్ లొంగిపోతున్నట్లు సోషల్ మీడియా, పత్రిక, టీవీ ఛానల్లో వచ్చిన ప్రచారం అవాస్తవమని సీపీఐ మావోయిస్టు రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ ఓ లేఖ విడుదల చేశారు. పోలీసులు కావాలనే ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో దామోదర్ ఎన్ కౌంటర్లో చనిపోయినట్లు తప్పుడు ప్రచారం చేశారన్నారు. ఇటీవల మంత్రి సీతక్కపై వచ్చిన లేఖకు తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు.



## పిల్లలకు అథ్లెటిక్స్ ఎక్విప్మెంట్స్ పంపిణీ

జడ్చర్ల జులై 5 (నిజం చెపుతాంజడ్చర్ల మినీ స్టేడియం గ్రౌండ్లో సంగమేశ్వర్ ఆధ్వర్యంలో అథ్లెటిక్స్ పిల్లలకు అథ్లెటిక్స్ ఎక్విప్మెంట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది...స్టేట్ సెలెక్ట్ అయిన అతలెట్ లను సన్మానిచ్చి అభినదించారు ఈ కార్యక్రమానికి...కారా నా వెంకటన్న రఘుపతి రెడ్డి అన్న కరాటే శీనన్న చర్లపల్లి మాజీ సర్పంచ్ వెంకటన్న టైలర్ సీనన్న కోచ్ శ్రీనివాస్ కౌన్సిలర్ రమేష్ .జయరాజ్ కింగ్ ఖాజా ఆనంద్ మహమ్మద్ చెన్నయ్య తదితులు పాల్గొన్నారు....



## రాంచందర్ రావు కి శుభాకాంక్షలు తెలిపిన బాలా త్రిపుర సుందరి

జడ్చర్ల జులై5 (నిజం చెపుతాం)

తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా నేడు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా . ఎన్. రాంచందర్ రావు నీ కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ .బాలా త్రిపుర సుందరి మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరబ్రహ్మాచారి జిల్లా కార్యవర్గ సభ్యులు లోకిరేవ్ శ్రీనివాస్ , జడ్చర్ల మండల అధ్యక్షుడు రామకృష్ణ నవాబ్పేట మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ నవాబుపేట మండల ప్రధాన కార్యదర్శి గణేష్ నాయకులు రఘు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## పారామెడికల్ సిబ్బంది క్యాడర్ స్కీం కొరకు ఏసీఎంవో,జి ఎం ల కి వినతి పత్రాన్ని ఇచ్చిన హాస్పిటల్ సిబ్బంది

రామగుండం జూలై 5, నిజం న్యూస్. సింగరేణిలో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది ఐన వార్డ్ అసిస్టెంట్ లకి గ్రేడ్ హెచ్ ఇవ్వడం వలన ఆర్థికంగా నష్టపోతున్నామని, కోల్ ఇండియాలో అదే డెసిగ్నేషన్ కి గ్రేడ్ 'ఈ' ఇస్తున్నారని ఏసీఎంవో దృష్టికి తీసుకెళ్లారు, సింగరేణిలో గ్రేడ్ ఈ



చేరుకోవడానికి దాదాపు 20 సంవత్సరాల సమయం పడుతుందని తెలిపారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఏ.సీ.ఎంవో డాక్టర్ అంబిక ఉన్నత స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్తానని వార్డు అసిస్టెంట్స్ కి హామీ ఇచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సిబ్బంది దాసరి అనిల్,సంతోష్, భాస్కర్ తో పాటు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పదవి విరమణ

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 5,(నిజం చెపుతాం) ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం, షాపెల్లి గ్రామం లో 47 సంవత్సరాలుగా అంకిత భావంతో, ప్రజలతో మమేకం అయి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా సేవలు అందించిన షేక్ రసూల్ బీ ఈ రోజు పదవి విరమణ పొందరు. ములుగు జిల్లా ఇన్స్పెక్టర్ దయానంద్ అధ్యక్షతన, పోస్ట్ మాస్టర్ రాయల గోపి ఆధ్వర్యంలో ఈ రోజు ఏటూరునాగారం సబ్ పోస్ట్ ఆఫీసులో రసూల్ బీ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రసూల్ బీ ఆమె జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అందరు అంకిత భావంతో పని చేస్తూ ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మెయిల్ ఓవర్సిల్ గౌసియా బేగం, పోస్ట్ మాన్ ముకేశ్, %వ్ం% నరేష్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పాపారావు,



సయ్యద్ వహీద్, సత్యనారాయణ, హైమద్, సాయి, విష్ణు, రాజు, విజయ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ఆవు మృతి...

బయ్యారం:జులై. 05. (నిజం చెపుతాం)మండలంలోని శోక్లా తండ గ్రామంలో విద్యుత్ షాక్ తో బానోత్ అశోక్ కు చెందిన పాడి ఆవు శనివారం మృతి చెందింది.గ్రామస్తులు వివరాల ప్రకారం తమ పాడి ఆవులను రోజు మాదిరిగా బయటకు మేతకు తీసుకువెళ్లగా గాలిదుమరానికి విద్యుత్ వైర్లు తెగి కిందపడడంతో అది గమనించని పశువులు వాటిని తగలడంతో కరెంటు షాక్ కు గురై మృత్యువాత పడినట్లు రైతు అశోక్ తెలిపారు.దీనిపై ఏఇ సుమన్ వివరణ కోరగా గత రెండు రోజుల నుండి ఆ గ్రామంలో వ్యవసాయ మోటార్ల విద్యుత్ లైన్ పనులను విద్యుత్ సిబ్బంది పనులు చేస్తూ ఉన్నారని,గాలి దుమారంతో వైర్లు ఒకదానితో ఒకటి తెగి పడడంతో విద్యుత్తు షాక్ వచ్చినట్లు తెలిపారు.



# ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి





మహబూబాబాద్.జూలై.05 టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్) శనివారం మహబూబాబాద్ మండలంలోని పర్వతగిరి గ్రామంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ మరియు ఉద్యాన పంటల అవగాహన కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు డా. భూక్య మురళి నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేసి ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. మహబూబాబాద్ జిల్లాలో 8000 ఎకరాల పైగా పామాయిల్ సాగు అవుతుంది, 1350 ఎకరాలలో పామాయిల్ గెలలు దిగుబడి మొదలై ప్రతి రైతు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారు. ఈ సంవత్సరానికి గాను 4500 ఎకరాల లక్ష్యంతో ఇప్పటి వరకు 663 ఎకరాలలో మొక్కలు నాటడానికి రైతులు అనుమతి పొందారన్నారు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జి.మరియన్న మాట్లాడుతూ ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో రైతులు బానోత్ హరి, సి. హెచ్. సంపత్ రెడ్డి, బానోత్ సూర్యం, బానోత్ రాములు, బానోత్ వెంకన్న, భూక్య బాలకిషన్, బానోత్ పద్మ, భూక్య పద్మ, భూక్యా శివలాల్, భూక్యా శైలజ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి రెడ్డి, ఉద్యాన అధికారి ఎ. జె. శాంతి ప్రియదర్శిని, తహసీల్దార్ రాజేశ్వర్ రావు, యం. పి. డి. ఓ. రఘుపతి రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు బాలాజీ, షాహీన్, టి. జి. ఆయిల్ ఫెడ్ క్షేత్ర సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్ర సేవా సమితి ఆధ్వర్యంలో సేవ కార్యక్రమాలు.

బయ్యారం:జులై. 05. (నిజం చెపుతాం)బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్ర సేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు బయ్యారం మండలంలో నిర్వహిస్తున్నారు. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతు చిట్టూజు స్రవంతి(షబానా) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు,వారి కుటుంబానికి రుద్ర సేవా సమితి,రుద్ర ఫ్రెండ్స్ యూత్ తరుపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కేజీల బియ్యం ఆ కుంటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కార్యక్రమం.





**-నానో యూరియా,నానో డీఏపీని వినియోగించి పంటలను సాగు చేయండి.**
**-బయ్యారం వ్యవసాయ అధికారి రాంజీ**

బయ్యారం:జులై.05.(నిజం చెపుతాం)రైతులు ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేసి లాభాలు పొందాలని,అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనల మేరకు తమ పంటలు సాగు చేసుకోవాలని బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా మండలంలో ఏజెన్సీ గ్రామాలైన రామచంద్రాపురం,సాంబా తండా, మిర్యాలపెంటలలోని సన ట్రేడర్స్,వాసవి ఫర్టిలైజర్,పేర్టిసైడ్స్,సత్య ఎంటర్ప్రైజెస్,షాపులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి ఎరువులు,విత్తనాల షాపులలో పలు రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు.రైతులకు ఎక్కువ సాగు భూమి ఉన్నవారికి ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచాలని విచ్చలవిడిగా పురుగుమందులు,ఎరువులు వాడకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు తేజస్వి,తదితరులు పాల్గొన్నారు.ర్యక్రమం.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

**- జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్.లి**

మహబూబాబాద్, జూలై.05,టౌన్ రిపోర్టర్,హెచ్చు ప్రవీణ్( నిజాం న్యూస్)శనివారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో, జిల్లాలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్( సబ్ సెంటర్ల)ల ఆరోగ్య కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్ని సబ్ సెంటర్లో ఉన్న, రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ ముఖ్యంగా, జన ఆరోగ్య సమితి రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఫార్మసీ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్, ల్యాబ్ వివరాలు, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే, విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ శానిటేషన్ కమిటీ, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలాగా కృషి చేయాలని అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు గ్రామీణ ప్రజలకు ప్రాథమికంగా అవసరమైన అన్ని వైద్య సేవలను సమర్థవంతంగా అందిస్తున్నాయని, “ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనేది ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించే కేంద్రంగా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను ముందుగానే గుర్తించి, త్వరితగతిన స్పందించడమే మన లక్ష్యమని అందుకే %వ్రా% రిజిస్టర్ నుండి ల్యాబ్ పరీక్షల వరకు ప్రతి అంశంలో పారదర్శకత ఉండాలని అన్నారుఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. మానవ వనరుల వినియోగం,



స్టాక్ నిర్వహణ, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఔషధాలు మరియు ల్యాబ్ పరీక్షలు సులభంగా లభిస్తున్నాయని ఆరోగ్య అవగాహన పెరుగుతుందని, రెఫరల్ వ్యవస్థ మరింత పటిష్టంగా మారుతుందని, ప్రజల ఆరోగ్యానికి బలమైన పునాదులు వేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల లక్ష్యమని జిల్లా వైద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిపిఎం నీలోహన, ఏవో వసంత, డీడియం సోమిత్, రాజ్ కుమార్, క్వాలిటీ మేనేజర్ సురేష్, అరుణ్, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన జాగిలం...

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 5: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగానికి చెందిన జాగిలం జోనల్ డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది.ఈ నెల 2,3 తేదీలలో రామగుండము కమీషనరేట్ పరిధిలో జరిగిన జోనల్ డ్యూటీ మీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి స్టేట్ డ్యూటీ మీట్ కు ఎంపికైన జాగిలం బ్రేవో,దాని హేండిలర్ పి.రమేష్ లు.పేలుడు పదార్ధాలను గుర్తించే విభాగములో జోన్ -1 లో ప్రధమ స్థానంలో నిలిచిన జాగిలం.జాగిలం ఉత్తమ ప్రదర్శన పట్ల ఆర్ఐ ఆపరేషన్స్ కిరణ్ అభినందనలు తెలియజేశారు.



# నియోగదారులకు మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

**- మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ %్రా%. విజేందర్ రెడ్డిలి**



మహబూబాబాద్, జూలై.05, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్ (నిజం న్యూస్)

వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం ( ఆర్ ఎఫ్ ఎం ఎస్ ) ఎంతగానో దోహద పడుతుందని మహబూబాబాద్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ %్రా%. విజేందర్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు ఇందులో రియల్ టైం లో కచ్చితమైన సమాచారం పొందగలుగుతామని తద్వారా వేగవంతంగా చర్యలు చేపట్టవచ్చని, ఫీడర్ ల పర్యవేక్షణ, త్వరితగతిన ప్రతి స్పందించడం ద్వారా అంతరాయాలు గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు దీని వలన ప్రయోజనాలు : దీని వలన స్కాడా కంట్రోల్ రూమ్ నుండి నిర్వహించవచ్చునని, రియల్ టైం లో విద్యుత్ అంతరాయ సమాచారాన్ని ఫీల్డ్ సిబ్బందికి తెలియపరచి అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించవచ్చని, ఓవర్ లోడ్ హెచ్చరికలు ఫీల్డ్ సిబ్బందికి రియల్ టైం లో తెలియజేయవచ్చని విద్యుత్ వినియోగం , వోల్టేజి లెవెల్స్ మొదలైన వివరాలు రియల్ టైం లో సేకరించవచ్చని అన్నారు ఇందులో భాగంగా మొదట ఎన్పీడీసీఎల్ పరిధిలో 100 సబ్ స్టేషన్లు గుర్తించి పనులు జరుగుతున్నాయని అన్నారు . మిగతావి దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు . కొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని వేగవంతంగా విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి రియల్ టైం ఫీడర్ మానిటరింగ్ సిస్టం (%=ఖీమీ% ) ప్రవేశ పెట్టడం జరిగిందని వివరించారు .

# బయ్యారంలో శ్రీ మహాలక్ష్మి సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి.

**-గౌని ఐలయ్య.**

బయ్యారం:జులై. 05.(నిజం చెపుతాం )బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు శ్రీ మహాలక్ష్మి సూపర్ మారెట్‌ను శనివారం సిపిఐ ఎంఎల్ పార్టీ మాజీ జడ్పీటీసీ గౌని ఐలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బయ్యారంలో సూపర్ మార్కెట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ సూపర్ మార్కెట్ లో వినియోగదారులకు నాణ్యమైన సేవాలాందించాలనీ అన్నారు.ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలని కోరారు.సూపర్ మార్కెట్ ప్రోప్రాయిటర్ పర్నె సందీప్ రెడ్డి మాట్లాడుతు కస్టమర్లకు నాణ్యమైన సేవలందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల చంద్ర రెడ్డి,దేవి రెడ్డి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,శైలజ,సంకపల్లి



నర్సిరెడ్డి,నంబూరి మధు,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,వేం యాకుబ్ రెడ్డి,నరేందర్,అనిల్,బ్రహ్మాచారి,యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని కలిసిన యాప సీతయ్య,తుమ్మల శ్రీనివాస్ రావు...

బయ్యారం:జులై. 05. (నిజం చెపుతాం)బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రారావును రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ యాప సీతయ్య, బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రామచంద్రరావుకు పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు.అనంతరం



వారు మాట్లాడుతు పార్టీ కోసం పనిచేసిన రామచందర్ రావు సేవలను పార్టీ గుర్తించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ని చేయడం సంతోషకరమైన విషయమన్నారు.రామచంద్రరావు నియామకంతో పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్తేజం కలిగిందన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్రంలో అధికారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని యాప సీతయ్య,తుమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.